తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

4 నవంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 139

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



- తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

హైదరాబాద్,

నైరుతి బంగాళాఖాతంలో ఈ నెల 6, 7వ తేదీల్లో మరో అల్పపీడనం ఏర్పడబోతున్నట్టు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రభావంతో తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. 6వ తేదీ తర్వాత ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అంచనా వేసింది. హైదరాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అక్టోబర్‌లో

-మిగతా 2 లో

## బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్

- ఏర్పాటుకు సీఎం ఆదేశం



హైదరాబాద్,

తెలంగాణ బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర హైకోర్టు తీర్పునకు అనుగుణంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. సోమవారంలోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం స్పష్టం చేశారు.

-మిగతా 2 లో



## సీఎం రేవంత్‌కు హై టెన్షన్

### ముఖ్యమంత్రిపై పెరిగిన పని ఒత్తిడి

- కీలక శాఖలన్నీ ఆయన వద్దే
- క్యాబినెట్ విస్తరణను అడ్డుకుంటున్నదెవరు?
- పది నెలలుగా ఊరిస్తున్న అధిష్టానం
- పార్టీలో పెరుగుతున్న పోటీ
- ఆశావహుల్లో ఉత్కంఠ

తరంగాలు హైదరాబాద్

ప్రజాపాలనను సమర్థవంతంగా ప్రజలకు అందించే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్రమైన పని ఒత్తిడి పెరుగుతున్నది. కీలక

-మిగతా 2 లో



## రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమం

- రెడ్డి సామాజిక తరగతి నుంచి రేవంత్‌రెడ్డే చివరి సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా బీసీల సమర శంఖారావం
- మిర్యాలగూడ బీసీ గర్జనలో తీన్మార్ మల్లన్న

తరంగాలుమిర్యాలగూడ

బీసీలంతా ఐక్యమయ్యే రోజులు వచ్చాయని, త్వరలోనే తెలంగాణలో బీసీ రాజ్యం రాబోతుందని, రాష్ట్రానికి రెడ్డి సామాజిక తరగతి నుంచి రేవంత్‌రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం

-మిగతా 2 లో



## ప్రధాని పదవి గౌరవాన్ని దిగజారుస్తున్నారు

- మోడీపై మండిపడిన ప్రియాంక
- కాంగ్రెస్ ప్రభుత్వాలు గ్యారంటీలు అమలు చేశాయి
- కేంద్రమే అనేక హామీలను విస్మరించింది

తరంగాలున్యూఢిల్లీ

ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ మండిపడ్డారు. ఆయన 140 కోట్ల మంది దేశ ప్రజలకు నిరంతరం కల్లబొల్లి హామీలు ఇస్తూ ప్రధాని పదవికి



## ఇజ్రాయిల్‌కు బుద్ధి చెబుతాం

- ఎప్పుడు అనేది సైన్యం నిర్ణయిస్తుంది :ఇరాన్
- అదే జరిగితే ఇజ్రాయిల్‌ను ఆపలేం: అమెరికా


టెహ్రాన్

ఇజ్రాయిల్ ఇటీవల తమ దేశంపై జరిపిన దాడికి బుద్ధి చెప్పేందుకు ఇరాన్ సుప్రీం జాతీయ భద్రతా మండలి పథక రచన చేసింది. అయితే ఎదురు దాడి ఎప్పుడు చేపట్టేది మిలిటరీ ఉన్నతాధికారులు నిర్ణయిస్తారని ఇరాన్ రివల్యూషన్ గార్డు కార్ప్స్ (ఐఆర్‌జిసి) మాజీ కమాండర్ , రక్షణ, భద్రత వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ సభ్యుడు

-మిగతా 2 లో

### విద్యార్థులు ప్రపంచస్థాయిలో

## పోటీపడాలి



- అందుకే ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో వసతులు కల్పిస్తాం
- బడుగు, బలహీన వర్గాల కోసమే.. కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం
- 20 నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగం ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తరంగాలు హైదరాబాద్

ప్రపంచస్థాయిలో విద్యార్థులు పోటీపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లలో వసతులు కల్పిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో రూ.200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆదివారం

-మిగతా 2 లో



## రైతుల ఉసురుపోసుకుంటున్న సీఎం

- వడ్లు కొనేదెప్పుడు?
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెలరోజులు
- మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

నంగునూరు

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నెలరోజులైనా వడ్లు కొనుగోలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన

-మిగతా 2 లో

## పది రోజుల్లో రాజీనామా చేయాలి

- లేని పక్షంలో యూపీ సీఎంను చంపేస్తాం
- ముంబయి పోలీసులకు బెదిరింపు సందేశం



ముంబయి:

యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను హత్య చేస్తామంటూ ముంబయి పోలీసులకు బెదిరింపు సందేశం వచ్చింది. ”బాబా సిద్ధిఖీలాగా యూపీ సీఎంను చంపుతాం” అంటూ దుండుగులు హెచ్చరించారు. ఆయన పది రోజుల్లో

-మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# సీఎం రేవంత్ కు హై టెన్షన్

(మొదటి తరువాయి)

శాఖలన్నీ ఆయన వద్దే ఉండటంతో వాటిపై సమీక్షలు నిర్వహించాల్సి వస్తున్నది. అంతే కాకుండా ఏ మంత్రికి కేటాయించని ముఖ్యమైన శాఖలు కూడా సీఎం దగ్గరే ఉన్నాయి. ప్రజాబాహుళ్యానికి అత్యంత కీలకమైన శాఖలను రేవంత్ పర్యవేక్షించాల్సి వస్తున్నది. ముఖ్యంగా హోం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, శాంతిభద్రతలు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, విద్యాశాఖ, కార్మిక శాఖతోపాటు మంత్రులకు కేటాయించని శాఖలన్నింటినీ ముఖ్యమంత్రి సమన్వయం చేయాల్సి వస్తున్నది. దీంతో పాలన నిర్వహణ, సమీక్షలకు ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తున్నది. సంక్షేమ పథకాలకు రూపకల్పన చేయడం, వాటిని ప్రణాళికాబద్ధంగా అమలు చేయటం, అభివృద్ధి పనులను వేగవంతం చేయటంపై ఇది ప్రభావం చూపిస్తున్నది. ఎన్నికల హామీ మేరకు ఆయా శాఖల్లో అనేక మార్పులు, సంస్కరణలు తీసుకురావాల్సి ఉన్నది. కానీ ఆ మార్పులు ఇంకా మొదలు కావడం లేదు. రోజువారీగా పాలనా నిర్వహణ తప్ప ఆయా శాఖల్లో కొత్త కొత్త పథకాలను అమలు చేయడం లేదనే చెప్పొచ్చు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడంతో ఆర్థిక నిర్వహణ కూడా పెద్ద సవాల్‌గా మారుతున్నది. ఇప్పటికే రైతు భరోసా ఆలస్యం కావడంతో అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు కనిపించడం లేదు. ఇచ్చిన హామీలను అమలు చేసే క్రమం నత్తనడకన సాగుతోన్నది. వీటిన్నింటిపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలంటే మంత్రి వర్గ విస్తరణ చేపట్టాలని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## పది నెలలైనా కార్యరూపమేది?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదినెలలైంది. అప్పటి నుంచి ఇప్పటివరకు మీడియాలో మంత్రివర్గ విస్తరణపై పుంఖానుపుంఖాలుగా కథనాలు వస్తున్నాయి. కానీ అది కార్యరూపం దాల్చడం లేదు. ముఖ్యమంత్రి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా అదిగో మంత్రివర్గ విస్తరణ, ఇదిగో మంత్రివర్గ విస్తరణ అంటూ బ్రేకింగులు, స్క్రోలింగ్‌లు వస్తున్నాయి. అవన్నీ మీడియాలో చూసి



ఆశావహులు కూడా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో క్యాబినెట్ విస్తరణపై చర్చ పాత చింతకాయ పచ్చడిలా తయారైందని రాజకీయ వ్యాఖ్యాతలు సెటైర్లు వేస్తున్నారు. మంత్రులను నియమించడంలో ముఖ్యమంత్రికి విచక్షణాధికారాలు ఉన్నప్పటికీ ఇందులో పార్టీ అధిష్టానం కీ రోల్‌గా మారింది.

ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు సహచర మంత్రులు, పీసీసీ అధ్యక్షుడి అభిప్రాయాలు కూడా తీసుకోవాల్సి ఉంది. మన అసెంబ్లీలో సంఖ్యాబలం ఆధారంగా శాసనసభ్యుల్లో 15 శాతం మంత్రులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. దీని ప్రకారం సీఎంతోసహా 18 మంది మంత్రులు ఉండాలి. కానీ ప్రస్తుతం 12 మంది మంత్రులు మాత్రమే ఉన్నారు. మరో ఆరుగురికి మంత్రివర్గంలో అవకాశం ఉన్నది. పది ఉమ్మడి జిల్లాల్లో ఆరు జిల్లాలకు ప్రాతినిధ్యం ఉండగా, ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు బెర్తులు దక్కలేదు. ఆయా జిల్లాలకు క్యాబినెట్‌లో స్థానం కల్పిస్తేగానీ సీఎంపై పని ఒత్తిడి తగ్గే అవకాశం లేదు. తలా ఓ శాఖను అప్పగించడం ద్వారా ఆయన తనపై పడే భారాన్ని తగ్గించుకోవచ్చు. తద్వారా ప్రజాపాలనను ప్రజల దగ్గరికి చేర్చేందుకు మార్గం సుగమమవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### బ్రేకింగులు, స్క్రోలింగులే

మంత్రిపదవి కోసం పార్టీ నేతల్లో పోటీ కూడా విపరీతంగా ఉన్నది. దీంతోపాటు సామాజిక సమీకరణాలు కూడా పార్టీకి సవాల్‌గా నిలుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టనున్న నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీలతోపాటు బీసీల్లో కొన్ని (ముదిరాజ్, యాదవ, రజక) కులాల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వస్తున్నాయి. మంత్రులు కూడా ఫలాన వారికి అవకాశం ఇవ్వాలంటూ పట్టు పడుతున్నట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ కంటే ముందు కార్పొరేషన్ల చైర్మెన్లు, సభ్యులను నియమించడం ద్వారా మంత్రులను సీఎం కొంతమేరకు సంతృప్తిపరిచారు. మరికొంత మందికి చైర్మెన్ పదవులపై కసరత్తు జరుగుతున్నది. కానీ క్యాబినెట్ విస్తరణకు మాత్రం బ్రేకులు పడుతున్నాయి. ఏఐసీసీ స్థాయిలో కసరత్తు చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనుకూలమైన వారికే క్యాబినెట్‌లో చోటు కల్పించాల్సి ఉంటుంది. అలా జరిగినప్పుడే ఇబ్బందులు లేకుండా పాలన కొనసాగుతుంది.అయితే మంత్రివర్గంలో చోటు కోసం పోటీ పడుతున్న ఎమ్మెల్యేల సంఖ్య చాంతాడంత ఉంది. అందులో ప్రధానంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్ రావు, మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ముదిరాజ్, ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహన్‌రావులు మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్న వారిలో ముఖ్యులుగా ఉన్నారు. ఇప్పటికే వారు ఢిల్లీ పెద్దలతో ్కటరవీలు కూడా చేస్తున్నారు. పార్టీ పరంగా సీఎంపై ఒత్తిడి పెరుగుతుండడంతో వారిలో ఎవరికి పదవి ఇవ్వాలి, ఎవరిని పక్కన పెట్టాలన్న దానిపై రేవంత్ నిర్ణయం తీసుకోలేని పరిస్థితులు నెలకొన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సామాజిక సమీకరణాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతోనే మంత్రి వర్గ విస్తరణ ఆలస్యం అవుతున్నట్లు ఆయా వర్గాలు భావిస్తున్నాయి.

# విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీపడాలి

(మొదటి తరువాయి)

మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భట్టి మాట్లాడారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసమే కోరి కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామని గుర్తు చేశారు. 7.50 లక్షల మంది నిరుపేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెస్, కాస్మోటిక్స్ చార్జీలు ఒక్కసారిగా 40 శాతం పెంచుతూ దీపావళి పండుగ రోజు ఆదేశాలు విడుదల చేశామని తెలిపారు. పేద బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చయినా భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. నాలుగో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్.. అన్ని వర్గాల విద్యార్థులందరూ ఒకే చోట చదువుకునేలా అద్భుతంగా నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఒకే ఏడాదిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.5 వేల కోట్లు కేటాయించామన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు.. ఎక్కడివక్కడే నిలిచి పోయాయని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పర్యావరణ అనుమతులు సాధించామని తెలిపారు. ఏడాదిలో మూడు సార్లు పర్యటించి రెండు యూనిట్లు సింక్రనైజ్ చేసినట్టు చెప్పారు. 20 నెలల్లో ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రాజెక్టు పనులను పూర్తి చేయిస్తామని, నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి తాను ఎస్ఎల్‌బీసీ దగ్గర సమీక్ష చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి తర్వాత రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందజేస్తామన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షల ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తున్నామని, రూ.18 వేల కోట్లతో రుణమాఫీ చేశామని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. చెరువులు, చెట్లు, గుట్టల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో మంచి నాణ్యమైన విద్యను బోధించేందుకు గడ్డిపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మించడం సంతోషంగా ఉంద న్నారు. ఈ పాఠశాలకు డబుల్ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు, డీఆర్డీఏ పీడీ అప్పారావు, మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తహసీల్దార్ బండ కవిత, ఎంపీ డీవో సరోజ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు త్రిపుర అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, ఎల్-27 లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మెన్ సుందరి నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్‌కు బుద్ధి చెబుతాం

(మొదటి తరువాయి)

ఇస్మాయిల్ కోశారి చెప్పారు. ప్రతి దాడి ఎలా ఉండాలి అనే దానికి సంబంధించిన అన్ని వివరాలు మిలిటరీ నాయకులకు ఇచ్చాం. ఈ దాడులు ఎప్పుడు చేపట్టాలనేది వారే నిర్ణయిస్తారని ఆయన అన్నారు. 'యూదు దురహంకార ఇజ్రాయిల్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలనే విషయంలో ఇరాన్ సుప్రీం జాతీయ భద్రతా మండలి ఏకాభిప్రాయంతో ఉంది. ఇజ్రాయిల్ తాజా దురాగతానికి జవాబివ్వడం మా చట్టబద్ధమైన హక్కు. మేము దీనిని తప్పక ఉపయోగించుకుంటాం' అని కోశారి చెప్పారు. ఇరాకీ భూ భాగం నుంచి ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు గత శనివారం ఇరాన్‌లోని మిలిటరీ స్థావరాలపై జరిపిన దాడిలో నల్గురు ఇరాన్ సైనికులు చనిపోయారు. ఒక పౌరుడు కూడా గాయాలతో తరువాత చనిపోయాడు. హనియే ను ఏప్రిల్‌లో ఇజ్రాయిల్ దాడి చేసి చంపినప్పటి నుంచి ఈ రెండు దేశాల మధ్య దాడులు, ప్రతి దాడులు గొలుసుకట్టుగా జరుగుతున్నాయి.

**ఇరాన్ మళ్లీ దాడి చేస్తే ఇజ్రాయిల్‌ను ఆపడం కష్టం :**

**అమెరికా బెదిరింపు**

ఇరాన్ గనుక మళ్లీ దాడి చేస్తే ఇజ్రాయిల్‌ను ఆపడం కష్టమని, ఇది యుద్ధ విస్తరణకు దారి తీస్తుందని అమెరికా బెదిరించింది. ఇరాన్ మరోసారి దాడికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు ఇజ్రాయిల్ గూఢచారి వర్గాలు సూచించిన నేపథ్యంలో అమెరికా ఈ బెదిరింపులకు దిగింది. అమెరికా అధ్యక్ష ఎన్నికలలోపే ఇరాన్ దాడి చేయవచ్చని ఇజ్రాయిల్ ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ యాక్సియోస్ వార్తా సంస్థ తెలిపింది.

# పది రోజుల్లో రాజీనామా చేయాలి

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఈ మెసేజ్ వచ్చినట్టు తెలుస్తోంది. గత నెలలో మహారాష్ట్ర ఎన్సీపీ పవార్ వర్గం నేత బాబా సిద్ధిఖీని లారెన్స్ బిష్ణోరు గ్యాంగ్ సభ్యులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ సల్మాన్‌తో సన్నిహితంగా ఉన్నందుకే చంపామని నిందితులు చెప్పారు. ఆ తర్వాత నుంచి పలువురికి లారెన్స్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. సిద్ధిఖీ కుమారుడు జీశాన్ కూడా హిట్‌లిస్ట్‌లో ఉన్నట్టు వార్తలొచ్చాయి. ఈ నేపథ్యంలో ఇటీవలే అతడికి కూడా బెదిరింపు కాల్స్ వచ్చాయి.

### గంటల్లోనే నిందితురాలి అరెస్టు

ఈ బెదిరింపులను తీవ్రంగా పరిగణించిన ముంబయి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 24 ఏండ్ల వయస్సు ఉన్న ఓ మహిళ ఫోన్ నుంచి ఈ మెసేజ్ వచ్చినట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

(మొదటి తరువాయి)

నమోదైన సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఈ ఏడాది 1.23 డిగ్రీల మేర పెరిగినట్టు చెప్పింది. సాధారణ శీతాకాలం ప్రభావం కనిపించదని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. పసిఫిక్ మహాసముద్రంలో లానినా అభివృద్ధి కాకపోవడం, బంగాళాఖాతంలో తుఫాన్లు, వాయుగుండాల ఏర్పాటుతో గాలుల ప్రవాహం నిలిచిపోవడం ఇందుకు కారణంగా ఐఎండీ పేర్కొంది.

# బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్

కులగణనపై ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని.. కోర్టు ఉత్తర్వుల మేరకు సోమవారంలోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు

# రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమం

(మొదటి తరువాయి)

నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో బీసీ జేఏసీ కో కన్వీనర్ తమ్మడబోయిన అర్జున్ అధ్యక్షతన నిర్వహించిన బీసీ గర్జన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 60 శాతం జనాభా ఉన్న బీసీలను 70 ఏండ్లుగా రాజకీయంగా అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈడబ్ల్యూఎస్ కోటా తీసుకొచ్చి 29 జీవో ద్వారా ఉద్యోగాలను లాక్కుంటున్నారని చెప్పారు. బీసీలను అన్యాయం చేసే అగ్రకుల రాజకీయ నాయకులను సమాధి చేయడమే లక్ష్యంగా ఉద్యమం కొనసాగుతుందన్నారు. విద్యా ఉద్యోగం, రాజకీయ ప్రాధాన్యత బీసీలకు భిక్ష కాదని హక్కు అని తెలిపారు. నల్లగొండ జిల్లాలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అగ్రకుల నాయకున్ని గెలవనివ్వబోమని అన్నారు. మిర్యాలగూడలో 15 మంది ఎమ్మెల్యేలు అయ్యారని, కానీ ఇప్పటివరకు ఒక్కరు కూడా బీసీలు ఎమ్మెల్యే కాలేదని చెప్పారు. బీసీ బిడ్డలకు ఏ చిన్న అన్యాయం జరిగినా ఊరుకోబోమని, ఏ చిన్న సమస్య వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. భవిష్యత్‌లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో బీసీల సభ నిర్వహిస్తామని చెప్పారు. నల్లగొండ, సూర్యాపేట, భువనగిరిలో బీసీల సమర శంఖం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీలు పూల రవీందర్, ఆకుల లలిత, మాజీ ఎమ్మెల్యే పుట్టమధు, బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్, రిటైర్డ్ కలెక్టర్ చిరంజీవులు, నాయకులు చెరుకు సుధాకర్, వట్టి జానయ్యయాదవ్, పిల్లి రామరాజుయాదవ్, తండు సైదులుగౌడ్, జనార్దన్, వరంగల్ శ్రీనివాస్, కొల సైదులు, మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పదవి గౌరవాన్ని దిగజారుస్తున్నారు

(మొదటి తరువాయి)

ఉన్న గౌరవాన్ని దిగజారుస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో శనివారం పోస్ట్ పెడుతూ కాంగ్రెస్‌పై దృష్టి సారించే బదులు తన పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడడంపై శ్రద్ధ చూపాలని, అందుకోసం నిజాలే మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ వాస్తవ దూరమైన హామీలు ఇస్తోందంటూ ప్రధాని మోడీ చేసిన విమర్శపై ఆమె స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'సత్యమే దైవము అని మహాత్మా గాంధీజీ చెప్పే వారు. మండూక ఉపనిషత్తులో సత్యమేవ జయతే అని రాశారు. అదే మన జాతీయ నినాదం. ఈ నినాదమే సత్యాన్ని చాటిచెప్పింది. భారత స్వాతంత్రోద్యమానికి, దేశ పునర్నిర్మాణానికి, ప్రజా జీవనానికి ఆదర్శంగా మారింది' అని ప్రియాంక తెలిపారు.ం

# రైతుల ఉసురుపోసుకుంటున్న సీఎం

(మొదటి తరువాయి)

సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర దక్కడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో వడ్లు కల్లాలకు రాకముందే సంచులు పంపించి, మిల్లర్లతో టైయ్యప్ చేపించి, ట్రాన్స్‌పోర్టు ఏర్పాటు చేసి మరీ రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేశారని గుర్తుచేశారు. కానీ రేవంత్ ప్రభుత్వం నెలరోజులైనా వడ్లు కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రాల ప్రారంభంతో రైతులు వడ్లు తీసుకొచ్చి ఎదురుచూస్తున్నా కొనకపోవడంతో అకాల వర్షాలతో తడిసి ముద్దవుతున్నాయని, కోతులు, పందికొక్కులకు ఆహారం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల, మహబూబాబాద్, సూర్యాపేట, రాజన్న సిరిసిల్ల తదితర జిల్లాల్లో రైతులంతా రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారన్నారు. సీఎం రైతులను రోడ్డుపై పడేశారన్నారు. ఓట్లప్పుడు ఊరురా తిరిగిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎందుకు రైతుల దగ్గరికి వెళ్లట్లేదని ప్రశ్నించారు. సీఎం గానీ, మంత్రులు గానీ ఏ ఒక్కరూ రైతుల కష్టాలు పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ రెండు సార్లు రైతుబంధు ఇస్తే.. మూడుసార్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారని, ఇప్పుడు ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదన్నారు. రూ.7,521కు కొనుగోలు చేయాల్సిన పత్తి.. కేవలం రూ.5000కు రైతులు అమ్ముకుంటు న్నారన్నారు. పత్తికి మద్దతు ధర లేదని, మక్కల కొనుగోలు కేంద్రాలు లేవని, వడ్లు రూ 1800కే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ కొనుగోలు చేసిన ప్రభుత్వం రెండు నెలలైనా డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. దాంతో చాలా మంది రైతులు దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. సిద్దిపేట జిల్లాలో 3.60 లక్షల ఎకరాల్లో వానాకాలం వరి సాగు అయ్యిందని 9 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండుతాయని, కానీ ఇప్పటి వరకు అధికారులు వెయ్యి మెట్రిక్ టన్నుల వడ్లు కూడా కొనలేదన్నారు. రైతుల పంటలకు మద్దతు ధర ఇవ్వాలని, రూ.500 బోనస్ ఇవ్వాలని, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, సొసైటీ చైర్మెన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# సీపీఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యండి

**-జిల్లా కార్యదర్శి పి సత్యం**




**కుత్బుల్లాపూర్ తరంగాలు**
బాలానగర్ లో సీపీఎమ్ పార్టీ ఆఫీసు లో శాఖ కార్యదర్శి ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సన్నాహక సమావేశం నిర్వహించార. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని ఆయన మాట్లాడుతూ....జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యడం లో కూకట్పల్లి నియోజవర్గం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల ప్రజల సహకారం అందించాలని కోరారు. గత 3సం. లలో జరిగిన పోరాటాలు భవిష్యత్ లో జరిపే పోరాటాల తీర్మానాలను ఆమోదిస్తుందని దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంభిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో 5 నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రతి నియోజక వర్గం లో 100పడకల ప్రభుత్వ హాస్పిటల్ లను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాట్లు చెయ్యాలని,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ లను వెంటనే అమలు చెయ్యాలని,ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ రావు,జిల్లా కమిటి సభ్యులు వెంకట్ రామయ్య,ఐలాపురం రాజశేఖర్, కీలుకాని లక్ష్మణ్, ఎం.శంకర్, ఎం. నరేష్, జిల్లా నాయకులు లింగస్వామి, ఏ. విజయ,శివ ప్రసాద్,పి. శంకర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## డా.రూపాస్ ఉమెన్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్సీ.



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని బస్ స్టాప్ వద్ద ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన డా.రూపాస్ ఉమెన్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు షామీర్పేట్ హనుమంత్ రావు, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, నాయకులు మాదాస్ నవీన్, అనీల్ రెడ్డి , అరుణ్, నిర్వాహకులు డా.రూపా, డా.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశా16వ గ్రామీణ వారోత్సవాలు ఈ నెల 16,17న భువనగిరి జూనియర్ కళాశాలలో



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజున ఈషా ఫౌండేషన్ కార్యకర్తలు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోనికి రావడం జరిగింది. ఈ నెల 16,17న భువనగిరి జూనియర్ కళాశాలలో జరిగేటటువంటి ఈశా 16 వ గ్రామీణ వారోత్సవాలకు పురుషులకు వాలీబాల్ స్త్రీలకు త్రో బాల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ క్రీడలో పెద్దవాళ్ళు అందరూ పాల్గొని టీములుగా ఏర్పడి పోటీలు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశా ఫౌండేషన్ కార్యకర్తలు శశాంక్, కృష్ణవేణి, నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కాను గంటి శ్రీశైలం, వాలంటరీ అరుణ, శ్యామల, శ్రీలత, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## పారుపల్లి గ్రామంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కేహెచ్ఆర్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో ఈ రోజు మరణించిన తంగేళ్ల యాదగిరి మరణానికి సంతాపం తెలియజేస్తూ పారుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి రూ.5,000/- ఆర్థిక సాయం అందించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్,మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు మరియు బిఆర్ఎస్ నాయకులు కాంసాని రాంరెడ్డి, లగ్గాని లక్ష్మీనారాయణ, బిజ్జాల సోమరాజు,దుంపల కిషన్ రెడ్డి , చెవ్వ చంద్రయ్య,చేవ్వ వెంకటయ్య,గన్న శ్రీనివాస్ రెడ్డి, లగ్గాని నర్సయ్య, లగ్గాని మల్లేష్,మస్కపురం వెంకటయ్య, బుజ్జోజు వెంకటా చారి,బజ్జోజు మల్లా చారి,భువనగిరి వెంకటేష్, మరియు పారుపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన అమూల్యను అభినందించిన కుటుంబ సభ్యులు, స్నేహితులు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం :**
కాట్రపల్లి గ్రామానికి చెందిన బోడ వీరస్వామి (లెక్చరర్ ) -అరుణ దంపతుల కుమార్తె అమూల్య నీట్ పరీక్ష రాసి ప్రభుత్వ కోటాలో మహబూబ్ నగర్ జిఎంసి మెడికల్ కాలేజ్ లో ఎంబిబిస్ సీటు సాధించిన సందర్భంగా బోడ లాక్య నాయక్-జూని కుటుంబ సభ్యులు, స్నేహితులు అమూల్యకు శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా శనివారం అమూల్యను శాలువతో సత్కరించి, మిఠాయి తినిపించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అత్యుత్తమ వైద్య విద్య సీట్ను పట్టుదలతో సీటు సంపాదించడం ఎంతో గర్వకారణమని, అమూల్యను ఆదర్శంగా తీసుకొని కుటుంబంలో చదువుతున్న వారు మరింత ముందుకు సాగాలని సూచించారు. పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్గా రాణించి కుటుంబానికి మంచి పేరు తీసుకురావలన్నారు. కోర్సును పూర్తిచేసి డాక్టర్ను పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అలాగే హైదరాబాద్ లో నివసిస్తున్న పెద్దనాన్న బాబాయ్ లు బోడ వీరన్న, బోడ బిక్ష్యం ఫోన్ లో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బోడ వీరభద్రం (లెక్చరర్) బోడ శ్రీను, బోడ శ్రీను, బోడ వెంకన్న (కానిస్టేబుల్), బోడ నరేష్, బోడ ప్రశాంత్, భూక్య సురేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
ఆదివారం కేసముద్రం మండలం ఉప్పర పల్లి గ్రామంలోని ఎలబోయిన ఉమా-శ్రీనివాస్ ల కూతురు సాయి భార్గవి-పెల్లి కుమారుడు శివకుమార్ లవివాహ మహొత్సవానికి హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసివారిదాంపత్య జీవితం నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు రవి,పబ్బతి ప్రశాంత్ గౌడ్,మెట్టు రవీందర్,చాగంటి రాము,పబ్బతి సారంగం,చాగంటి శ్రీను, ముదురుకోల సందీప్ పలుస రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్ట్ జాతీయ పురస్కారం అందుకున్న చాల్లేటి సోమనర్సింహ్మా చారి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవన్లో జరిగిన ఆరిగపూడి పూర్ణచంద్రావు ఫౌండేషన్ హైదరాబాద్ వారి లయన్ ఏ కృష్ణకుమారి స్మారక ఉత్తమ జర్నలిస్ట్ జాతీయ పురస్కారాన్ని అందుకున్న మోత్కూర్ మండల ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ చొల్లేటి సోమ నర్సింహ్మా చారి.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్

**-బాస్కెట్ బాల్, వుషూ పోటీలను ప్రారంభించిన అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్..**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు.కేసముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహిస్తున్న ఎస్జీఎఫ్ 68వ,రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్, సెయింట్ జాన్స్ హైస్కూల్ లో నిర్వహిస్తున్న వుషూ పోటీలలో భాగంగా ఆదివారం ఆయా పాఠశాలల్లో నిర్వహించిన బాస్కెట్ బాల్,వూషూ పోటీలకు సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీజే శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,ఎంతోమంది విద్యార్థులు క్రీడలలో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు ఏ డీజే మారగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోటీల నిర్వహకులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,బండారు నరేందర్, రావుల మురళి, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, చెడుపల్లి ఐలయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు,ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ తో పాటు పలువురు యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత


**-అందచేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంలా సంజీవరెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన బావండ్లపల్లి రాజు ఇటివల మృతిచెందారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి 50 కిలోల బియ్యాని మోటకొండూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందేర్ మరియు జిల్లా జాయింట్ సెక్రటరీ భస్కరుణి రఘునాథ రాజు గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ వార్డు సభ్యులు కొల్లూరి మహేందర్ మొగిలిపాక ఎల్లయ్య బొట్ల నాగులు నల్ల మల్లేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు బుగ్గ శ్రీనివాస్ రేగు రమేష్ భూమాండ్ల బంగారి పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా శివారు మున్సిపాలిటీల అభివృద్ధి

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 19వ వార్డ్ లో ఆదివారం దాదాపు కోటి రూపాయల సీఎస్ఆర్ నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా శివారు మున్సిపాలిటీలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెంబడి బుచ్చి రెడ్డి, శంభీపూర్ కృష్ణ, మురళీ యాదవ్, సింహపురి కాలనీవాసులు దేవేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, మనీవర్ధన్, రవీంద్ర, సందీప్ రావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు కు పితృవియోగం...

**-కొమురయ్య భౌతికదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు తండ్రి మేడబోయిన కొమురయ్య ఆదివారం రోజు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి భౌతికాయాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. వారితోపాటు యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి,తాజా మాజీ జడ్పీటీసీ తోటకూర అనురాధ బీరయ్య , మైలారిగూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు**



**తరంగాలు/నర్సంపేట ఆర్సి/**
మడికొండలోని సత్య సాయి గార్డెన్స్ లో జరిగిన రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె డా.నికిత రెడ్డి-అవినాష్ రెడ్డి ల వివాహ మహోత్సవానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇటీవల అనారోగ్య కారణాలతో గ్రామ పంచాయితీ సిబ్బంది పల్లెర్ల యాదయ్య మరణించగా వారి యొక్క కుటుంబాన్ని ప్రముఖ వ్యాపారవేత్త కొండూరు భాస్కర్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకి 5,000/ వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లెర్ల రాజు,కాసుల వెంకన్న,పల్లెర్ల సుధాకర్,కొండూరు సాయి,పల్లెర్ల పెంటయ్య, నాగరాజు, మచ్చగిరి,స్వామి, పడిగేలింగస్వామి,పల్లెర్ల క్రిష్ణ,సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవెర్చకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసహనం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్నా ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదు. రేషన్ కార్డుల కోసం ప్రజలు వేచిచూస్తూ నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ హామీలు నెరవేర్చకపోవడం వల్ల ప్రజల్లో తీవ్ర అసహనం ఏర్పడింది. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం తమ ప్రభుత్వంలోని గ్యారంటీ పథకాలను రేషన్ కార్డు కలిగినవారికే వర్తింపజేస్తామని ప్రకటించింది. బిజెపి మోత్కూర్ మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ మీడియాతో మాట్లాడుతూ, “కొత్త రేషన్ కార్డులు లేని వారికి ఈ పథకాలు అందుబాటులో లేకపోవడంతో వారు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు” అని తెలియజేశాను. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలి

**-మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట్ల అశోక్ రెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్..**



**తరంగాలు/నల్గొండ ఆర్సీ :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట్ల అశోక్ రెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్గొండ పట్టణంలోని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ పట్టణంలో స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ జెండా ను మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట్ల అశోక్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ మాట్లాడుతూ 1980వ సంవత్సరంలో ఏర్పడినటువంటి డివైఎఫ్ఐ యువజన సంఘం నిరంతరం విద్య, ఉపాధి కొరకై నిరంతరం పని చేస్తుందని అన్నారు. భగత్ సింగ్ ఆశయాలతోటి, భగత్ సింగ్ కలలుగన్న నవభారత నిర్మాణం కోసం డి.వై.ఎఫ్.ఐ నిరంతరం పనిచేస్తుందని ఆ దిశగా యువత కలిసి వచ్చి సమ సమాజ స్థాపన కోసం చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు.అంతే కాకుండా నిరంతరం వివిధ సమస్యల మీద పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ కమిటీలను సమన్వయపరిచి ఎలాంటి అవినీతికి తోడు లేకుండా ఇందిరమ్మ కమిటీలు పని చేసే విధంగా అధికారులు, నాయకులు చర్య తీసుకోవాలని సూచించారు. రాజకీయ లబ్ధి కోసం కాకుండా నిజమైనటువంటి పేదలను గుర్తించి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించే పథకాలు పేదలకు అందే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా స్థానిక కంపెనీలలో ఉపాధి కల్పించాలని లేని పక్షంలో డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం తమ పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ పట్టణ అద్యక్షులు పాలది.కార్తీక్,సహాయ కార్యదర్శి కర్లపూడి రాము, సభ్యులు, రఘువరన్, శ్రీనివాస్,కండెం యాదగిరి, రావణ,రవి కుమార్,హనుమంత్ రావు, వెంకటేష్, సురేష్,కిరణ్,శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి బట్టే లక్ష్మయ్య పదవి విరమణ మహోత్సవం

**-ఘనంగా సన్మానించిన ఉద్యోగ సంఘాల నాయకులు**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో సబ్ ట్రెజరీ కార్యాలయంలో పదవి బాధ్యతలు నిర్వహించిన బట్టే లక్ష్మయ్య పదవి విరమణ మహోత్సవం ఆదివారం పట్టణంలోని స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాజీ ఉద్యోగులు, బాల్యమిత్రులు, స్నేహితులు, బంధువులు ఆధ్వర్యంలో బట్టే లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పదవి విరమణ చేసిన బట్టి లక్ష్మయ్య ఉద్యోగరీత్యా సమయపాలన క్రమశిక్షణతో కూడిన వారు అందించిన సేవలను నేటితరం ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పని ఒత్తిడిలో ఉన్న వచ్చే ప్రతి వారికి ఆప్యాయతో పలకరించి సంబంధించిన వివరాలను తెలుసుకొని సమస్యలను పరిష్కరించేవారని గుర్తు చేశారు.ఉద్యోగంతో పాటు సామాజిక సేవలు ప్రేమ దయ మానవత్వం మరియు మంచి కళాకారుడుగా గాయకుడిగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. లక్ష్మయ్య శేష జీవితంలో ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వారి ఉద్యోగ అనుభవాలపై అక్షర రూపాన్ని కవిత రూపంలో మెమెంటోను అందజేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సంపూర్ణ, ఏ టి ఓ మోహన్ కుమార్, ఎస్ టి ఓ ప్రతిమ గౌడ్, సీనియర్ అకౌంటెంట్ ఉద్యోగులు మాజీ ఉద్యోగులు కందికొండ ప్రకాష్, మాటూర్ బాలేశ్వర్, కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, శ్రీనివాసరావు, రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, శంకర్ రెడ్డి ఉద్యోగులు మాజీ ఉద్యోగులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న టేస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో టేస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బోలగాని లక్ష్మీనారాయణ కుమారుడు బోలగాని వెంకటేష్ కుమారుని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం జరిగినది.

## చిన్నారి నిహాన్సీని ఆశీర్వదించిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తరంగాలు/నల్లబెల్లి.**
నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, వరంగల్ జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్ మనుమరాలు నిహాన్సీ కి చెవులు కుట్టించుట కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని చిన్నారి నిహాన్సీ ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్,యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,యువ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, ఖానాపురం మండల నాయకులు రాధరపు అశోక్ , చెన్నారావుపేట మండల యువ మోర్చ అధ్యక్షులు కొనుకటీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సాధించిన మీనాక్షి ని సత్కరించిన మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు



**తరంగాలు/పర్వతగిరి:**
ఆదివారం రోజు పర్వతగిరి గ్రామానికి చెందిన మునిగే చేరలు కూతురు మీనాక్షి ఎంబిబిఎస్ సాధించినందున సందర్భంగా వారికి అభినందించిన శాలువాతో సన్మానించిన మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోనె విజయలక్ష్మి సంపత్,మచినేని మాధవరావు,మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, ఆదండ బిక్షపతి,కంటెం యాకాంతం, అక్కల రమేష్,బరిగేలా వెంకటేశ్వర్లు, చిన్నపిల్ల దేవేందర్ తిరుపతి,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**
మడికొండ సత్య సాయి కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి - సుజాత కూతురు డాక్టర్ నికిత రెడ్డి, వివాహం డాక్టర్ అవినాష్ రెడ్డి తో జరుగగా స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులుతదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బీసీ కులగణన సర్వే పై ప్రజల్లో భయాందోళన

**-కులగణన పేరుతో మోసం చేయలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**-బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఈ సర్వేలో ప్రజల ఆస్తుల వివరాలు సేకరించడం ఎందుకు...?**

**-ఈ సర్వేతో 6 గ్యారంటీలు ఎగ్గొట్టే ఉద్దేశం స్పష్టంగా కనబడుతోంది...**

**-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ**



**తరంగాలు/నర్సంపేట ఆర్సి:**

ప్రభుత్వ పథకాల ఎగవేత కోసం కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయలని చూస్తుందని, దింతో బీసీ కులగణన సర్వే పై ప్రజల్లో భయాందోళన మొదలైందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు.ఆదివారం నర్సంపేట రూరల్ బిఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రాజాపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్నటువంటి బీసీ కులగణన సర్వే పై ప్రజల్లో భయాందోళన నెలకున్నాయని, బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఈ సర్వేలో ప్రజల ఆస్తుల వివరాలు సేకరించడం ఎందుకని ప్రశ్నించారు...? ప్రజల ఆస్తుల వివరాలు తెలుసుకొని రేషన్ కార్డులను తీసివేసి ప్రభుత్వ పథకాలు ఎగొట్టే ఉద్దేశం కనబడుతుందని విమర్శించారు. సర్వే ద్వార ప్రజల యొక్క ఆర్థిక లావాదేవీలు తెలుసుకొని 6 గ్యారంటీల పథకాలను ఎగ్గొట్టే ఉద్దేశం స్పష్టంగా కనబడుతుందని అన్నారు. కావున ప్రభుత్వం ఈ సర్వేపై స్పష్టమైన హామీ ఇచ్చి ప్రజల్లో ఉన్న అపోహలను, భయందోలనలను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరములు, క్లస్టర్ ఇంచార్జిలు మోతే పద్మనాభ రెడ్డి, కొామళ్ళ గోపాల్ రెడ్డి,మంచిక నర్సయ్య గౌడ్,కట్ల సుదర్శన్ రెడ్డి,మోటూరి రవి,కాడారీ కుమారస్వామి, తాళ్ళపెల్లీ రాం ప్రసాద్, భూక్య వీరన్న తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ జేఏసీ మాదిగ వారి ఆధ్వర్యంలో బరిగెల వెంకన్నకు సన్మానం



**తరంగాలు/పర్వతగిరి:**

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన జానపద అభ్యుదయ చైతన్య గేయాల గాయకుడు బరిగల వెంకన్న కి జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ వరంగల్ వారి ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు.ఈ అవార్డు కీర్తి పురస్కార్ అవార్డు వచ్చిన సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జేఏసీ మాదిగ వారి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి జిల్లా ధర్మయ్య,ఆర్.ఎస్.పి రాజ్ కుమార్, జంగిలి బాబు,బొట్ల కిష్టయ్య,చిన్నపాక శ్రీనివాస్,చిన్న పెల్లి దేవేందర్,బొట్ల వెంకటయ్య,బొట్ల కనకరాజు,నరుకుడు రవీందర్,చిన్న పెల్లి బొట్ల భాస్కర్,వల్లందాస్ వెంకన్న,బొమ్మెర రాజు,జీడి ప్రసాదు,అరుషం దర్గా స్వామి డీలర్ మునిగే చంద్రశేఖర్,బొట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటా

**-మాజీ సర్పంచ్ వెంకన్న నాయక్**



**తరంగాలు/పర్వతగిరి:**

ఆదివారం రోజు పర్వతగిరి మండలం గోరుగుట్ట తండా గ్రామ పంచాయితీ జగ్గు తండా వాసి అయినా గుగులోత్ జేత్రం కుమారుడు ఇటీవల పండుగ రోజున ద్విచక్ర వాహనం నుండి పడిపోయి వరంగల్ బాలాజీ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారిని హాస్పిటల్ వద్ద పరమర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన సింగపురం ఇమ్మానుయేల్ రాజ్





**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**

పరిశ్రమలు మరియు ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును హన్మకొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్దిసేపు పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ నాయకులతో ముచ్చటించారు. వారితో పాటు మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సింగాపురం దయాకర్ , బిక్షపతి ,రాజు ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హసన్ పర్తి మాదిగ మాదిగ ఉప కులాల ఆత్మీయ సదస్సు జయప్రదం చేయండి

**-పర్వతగిరి జేఏసీ నాయకుల పిలుపు**



**తరంగాలు/పర్వతగిరి:**

ఆదివారం రోజు పర్వతగిరి మండలంలోని మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో అన్నారం, రావూర్,బూరుగుమల్ల, పర్వతగిరి గ్రామాలలో ప్రచారం నిర్వహించి సోమవారం రోజున హసన్పర్తి లో కే యల్ ఎన్ గార్డెన్ లో మాదిగ ఉపకులాల ఆత్మీయ సదస్సుకు అధిక సంఖ్యలో మాదిగ జాతి బిడ్డలు మేధావులు కళాకారులు కవులు విద్యావంతులు ఉద్యోగస్తులు వివిధ పార్టీ నాయకులు అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని రేపుజరగబోయే ఆత్మీయ సమ్మేళనం పాల్గొని విజయవంతం చేయగలరని పర్వతగిరి మండల జేఏసీ మాదిగ ఉప కులాలు పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో చిన్నపాక శ్రీనివాస్,వల్లందాస్ కుమార్, వల్లందాస్ వెంకన్న,నరకుడు రవీందర్,బొట్ల భాస్కర్, జంగిలి బాబు,కొమ్ము వెంకన్న, ఆబర్ల రవి,ఉగ్గు దుర్గయ్య, నకరాకంటి రామచందర్, రాపాక శ్రీను,రాపాక వెంకన్న, రాపాక రాజశేఖర్,బోట్ల కిష్టయ్య,జిల్లా ధర్మయ్య,బోట్ల కనకరాజు,తాళ్ల రమేష్, బొమ్మెర రాజు,జీడి ప్రసాద్. వర్షం దుర్గ స్వామి,చిన్న పెల్లి దేవేందర్,బోట్ల వెంకన్న మాదిగ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది..





**-ఎమ్మెల్యే మురళీ నాయక్..**

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**

కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు.ఆదివారం కేసముద్రం మండలం బిచ్చా నాయక్ తండా గ్రామ పరిధి లోని ఉసిరి తోట లో మహబూబాబాద్ కు చెందిన శ్రీ మహా లక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ కు సంబంధించిన 108 జంటలు కార్తిక మాస పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ సతీ సమేతంగా హాజరై మాట్లాడుతూ...ఉసిరి తోటలో సామూహిక వ్రతాలు ప్రధానంగా కార్తీక మాసంలో జరిగే ప్రత్యేక పూజలలో ఒక భాగంగా ఉంటాయని,హిందూ సంప్రదాయంలో ఉసిరి చెట్టుకు పవిత్రత,ఆయురారోగ్యం కలిగించే శక్తిగా భావిస్తారని అన్నారు.కార్తీక మాసంలో ఉసిరి చెట్టు చుట్టూ సామూహికంగా ప్రదక్షిణలు చేయడం, వ్రతాలు చేయడం ఒక సంప్రదాయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, వీరితోపాటు శ్రీ మహా లక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ వారు, భక్తులు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో బిజెపి సభ్యత్వ నమోదు...

**-22,500 సభ్యత్వలతో టార్గెట్ పూర్తిచేసుకోని ముందుకు దూసుకుసాగుతోంది ..**

**-సభ్యత్వ నమోదులో జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గం మొదటి స్థానంలో నిలుస్తుంది...**

**-రానున్న స్థానిక ఎన్నికల్లో యువతకే ఎక్కువ ప్రాధాన్యత...**

**-బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి**



**తరంగాలు/నర్సంపేట ఆర్సి:**

నర్సంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ 22,500 సభ్యత్వలతో టార్గెట్ ను పూర్తిచేసుకుని రికార్డ్ స్థాయిలో దూసుకుపోతుందని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేటలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి అధ్యక్షతన పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తలపెట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 22500 సభ్యత్వలతో విజయవంతం చేస్తున్నారని, దేశంలోనే నెంబర్వన్ స్థానంలో ఉన్న బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేస్తూ మోడీ నాయకత్వం దేశానికి అవసరమని ప్రజలు గుర్తించారని, అందుకే మూడోసారి ప్రధానిగా అవకాశం ఇచ్చారన్నారు.10 సంవత్సరాల క్రితం అభివృద్ధిలో మౌళిక వసతుల కల్పనలో 70 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ విఫలమైందని,ఉచిత బియ్యం, ఉచిత గ్యాస్, ముద్ర రుణాల వంటి సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బీజేపీలో సభ్యునిగా చేరడం ప్రతి ఒక్కరికి గౌరవమన్నారు. సభ్యత్వ నమోదులో జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గం మొదటి స్థానంలో నిలుస్తుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీలో సభ్యత్వం కొత్త కార్యక్రమం కాదని అన్నారు.యువతను అత్యధికంగా సభ్యత్వంలో భాగస్వామ్యం చేశామన్నారు. తెలంగాణలో 2028లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రియాశీల సభ్యత్వం నర్సంపేట నియోజకవర్గం నుండి 145 మంది క్రియాశీల సభ్యత్వం పొందారన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి అహర్నిశలు కష్టపడి పని చేసిన మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు,మహిళా మోర్చ సోదరీమణులు,వివిధ మోర్చాల నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లో 100కు 100శాతం ప్రతి గ్రామము నుండి సర్పంచ్ అభ్యర్థులు పోటీ బరిలో నిలబడతారని అన్నారు. ఈసారి గ్రామపంచాయతీ ఎలక్షన్ లో అత్యధిక శాతం యువతకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు భానోత్ వీరన్న, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,17వ వార్డు కౌన్సిలర్ గోల్యా



నాయక్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్,నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొంపెల్లి రాజేందర్,గూడూరు సందీప్, వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి రాము, కొనుకటీ నవీన్,తౌటం నిశాంత్,వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, సీనియర్ నాయకులు పొదిళ్ల రామచందర్,బిజెపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం....

**-నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తన మార్క్ చూపించుకోవాలనే తపన తప్ప నాకు ఏ స్వార్ధము లేదు**

**-సిఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటివరకు 932 మంది లబ్దిదారులకు 2 కోట్ల 89 లక్షల 64 వేల 500 రూపాయలు**

**-కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 952 మంది లబ్దిదారులకు 9 కోట్ల 53 లక్షల 10వేల 432 రూపాయలు**

**-పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



**తరంగాలు/ ఆత్మకూరు**

ఆదివారం ఆత్మకూరులోని జి ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, గణన సర్వేపై అవగాహన కల్పిస్తూ కార్యకర్తలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో తీసుకోని విధంగా తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి కులగణన కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నెల 6 నుండి 16 నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదల, బడుగుల సంక్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని అన్నారు. సమగ్ర కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి వచ్చిన ఎన్యుమరేటర్ లకు సహకరించాలని అన్నారు. పరకాల నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకోవాలని నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తన మార్క్ చూపించుకోవాలనే తపన తప్ప నాకు ఏ స్వార్ధము లేదు అన్నారు. శాసన సభ్యులుగా గెలిచినప్పటి నుండి పరకాల నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో పనిచేస్తున్నాను. గత శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి మానవతా దృక్పథంతో ఇవ్వాల్సిన సిఎంఆర్ఎఫ్ లో కూడా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడడం సిగ్గు చేటు అన్నారు. ఎన్నికల ముందు హడావుడిగా నిధులు లేకపోయినా పనులు మంజూరి చేసినట్టు శంకుస్థాపనలు చేసి ప్రజలను మోసం చేసారు అని తెలిపారు. సిఆర్ఆర్ క్రింద 30 కోట్ల 20 లక్షల రూపాయలు మరియు ఎంఆర్ఆర్ గ్రాంట్ కింద 31 కోట్ల 31 లక్షల రూపాయలు, ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద 11 కోట్ల 25 లక్షల రూపాయలు, ఎస్టి సబ్ ప్లాన్ క్రింద 6 కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి పనుల మంజూరికి ప్రతిపాదనలు పంపివ్వడం జరిగిందన్నారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటివరకు 932 మంది లబ్దిదారులకు 2 కోట్ల 89 లక్షల 64 వేల 500 రూపాయలు చెక్కులను, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 952 మంది లబ్దిదారులకు 9 కోట్ల 53 లక్షల 10వేల 432 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించుటకు వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఇప్పించి జాబ్ మేళాను అతి త్వరలో చేపట్టబోవుచున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్**

మండలంలోని కునూరు గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ కూనూర్ ప్రభుత్వ పాఠశాలలో 1994 -1995 సంవత్సరం చదువుకున్న విద్యార్థులు 30 సంవత్సరములు తర్వాత కలుసుకొని విద్యార్థులు యొక్క పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సుధాకర్ రావు , దేవేందర్ , మరియు ఎల్లయ్య . సంపత్ రావు,లకు సన్మానం చేయడం జరిగినది.

## నూతన వస్త్ర పుష్పాలంకరణ, పట్టు పంచల మహోత్సవం

**-కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి,ఆర్డిఎఫ్ వ్యవస్థాపకులు**



**తరంగాలు/పర్వతగిరి:**

ఆదివారం రోజు పర్వతగిరి పట్టణ వాస్తవ్యులు చిదురాల చంద్రశేఖర్ (చిదురాల వేణు తమ్ముడు)రాధిక దంపతుల కూతురు శరణ్య నూతన వస్త్ర పుష్పాలంకరణ, కుమారుడు అద్విక్ కు పట్టు పంచల మహోత్సవ కార్యక్రమంలో హైదరాబాదులోని ఖైరతాబాద్ క్షేత్ర బెన్క్వెట్ హాల్ లో జరిగిన వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఆర్డిఎఫ్ వ్యవస్థాపకులు ఎర్రబెల్లి రామ్మోహన్ రావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు దారం పూర్ణచందర్,విలేఖర్లు దొడ్డ శ్రీనివాస్,దొడ్డ రమేశ్,చంద సాంబయ్య,దారం వెంకటేశ్వర్లు,దారం రామచందర్,కొత్త రవితేజ, దారం సోమయ్య,దుబ్బ విజయ్,గుడెల్లి శివ,గుండా నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మూసి కాలువను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం సమీపంలోని అసిఫ్ నగర్ కాలువ కాత్వ నుండి రామన్న పేటలోని తుమ్మలగూడెం చెరువు దగ్గర గల కాల్వ ను తుమ్మలగూడెం చెరువు యొక్క అలుగును, తూమును యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదివారం పరిశీలించారు. అనంతరం వలిగొండ నాగారం మధ్యలో గల మూసి వంతెన కాల్వ ను అయన పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐలు కరుణాకర్ రెడ్డి,మనోహర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో పలు శుభకార్యాల్లో పాల్గొన్న డీసీఎంఎస్ కొత్వాల

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**



పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని,ఆశీర్వదించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనివాసకాలనీ నివాసి, ప్రముఖ న్యాయవాది నంబూరి రామకృష్ణ కుమార్తె పుష్పాలంకరణ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు విమలదేవి దంపతులు పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. పాత పాల్వంచ నివాసి,యాదా వెంకటేశ్వర్లు ( బాబాయ్ ) మనుమరాలు, మనుమడు యాదా నరసింహారావు కుమార్తె పుష్పాలంకరణ, కుమారుని పంచెల అలంకారణ వేడుకల్లో కొత్వాల పాల్గొని,చిరంజీవులను ఆశీర్వదించారు. సంకటి హనుమంతరావు మనుమరాలు అన్నప్రాసన మహోత్సవం లో కొత్వాల పాల్గొని,చిరంజీవిని ఆశీర్వదించారు. ఉల్వనూరు నివాసి గుండగాని అశోక్ గౌడ్ అనూష దంపతుల కుమారుడు తన్విష్ గౌడ్ అన్నప్రాసన మహోత్సవం లో కొత్వాల పాల్గొని,చిరంజీవిని ఆశీర్వదించారు. జగన్నాధపురం నివాసి గంప మోహనరెడ్డి మనుమడి మొదటి పుట్టినరోజు వేడుకలో కొత్వాల పాల్గొని,చిరంజీవిని ఆశీర్వదించారు. కొత్తగూడెం మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాసరావు కుమార్తె పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిరంజీవిని కొత్వాల శ్రీనివాసరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య,బరపటి వాసుదేవరావు, పాల్వంచ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండం వెంకన్న,వై.వెంకటేశ్వరరావు, వనమా సత్యనారాయణ (చిన్న బాబు), కందుకూరి రాము, దారా చిరంజీవి, చిన్న పండు,కూరా చంద్రం,గంగిరెడ్డి సుందర్ రెడ్డి,బాలాజీ,రుద్రంపూర్ కాంగ్రెస్ నాయకులు ఉమర్,డి ఆర్. బాబూ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న యాదగిరిగుట్టకి రానున్న సీఎం రేవంత్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా దర్శించుకోనున్నారు. ఈ నెల 8వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టకి రానుండటంతో హెలిప్యాడ్ స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.

## గాజులరామారంలో రెండవరోజు కోటి దీపోత్సవం



**కుత్బుల్లాపూర్ తరంగాలు**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కైలాష్ హిల్స్ లో పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా శ్రీనకులేశ్వరి దేవి సిద్దిపీఠం, నందు పంతులు మిత్ర బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవం వేడుక కన్నుల పండుగగా కొనసాగుతుంది. ఈ కోటి దీపోత్సవం కార్యక్రమానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కేకేఏం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, చిత్తరమ్మ దేవి ఆలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, స్థానిక నాయకులు పాల్గొని వేద పండితుల సమక్షంలో చిత్తారమ్మ తల్లికి లక్ష గాజుల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోటి దీపాల వేడుకల కార్యక్రమంలో భక్తులతో కలిసి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పీఠాదిపతులు, స్థానిక నాయకులు, స్థానికులు, పరిసర ప్రాంతాల

## తెలంగాణ మలిదశ ఉద్యమ కార్యకర్తకు ఘనంగా ప్రధమ వర్ధంతి సంస్మరణ సభ

**-మడిపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బానోత్ లాలూ నాయక్ కుటుంబ సభ్యులకు శాలువాతో సన్మానం**

**తరంగాలు న్యూస్ తొర్రూరు...**

మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మడిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మాంకాల శ్రీనివాస్ అధ్యక్షతన బానోత్ లాలూ నాయక్ ప్రధమ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మడిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సామల రాజు మాట్లాడుతూ లాలూ నాయక్ బిఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు వారి మరణం పార్టీకి తీరని లోటు అని వారు చేసిన సేవలు పార్టీ



ఎప్పటికీ గుర్తిస్తుందని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. మంకాల శ్రీనివాస్ మాట్లాడుతూ లాలూ నాయక్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో మడిపల్లి గ్రామానికి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని కెసిఆర్ నడిచిన బాటలో ప్రయాణించి ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచాడని వారి సేవలనుఈ ప్రాంత ప్రజలు,రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నేత భానోత్ రాజ్ కుమార్ మాట్లాడుతూ లాలూ నాయక్ ఈ తరం యువకులకు ఎంతో స్ఫూర్తిదాయకమని వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు అందరూ వారి భార్య బానోత్ సాలమ్మ, వారి కుమారులైన బానోత్ సోమేశ్, బానోత్ నరేందర్, లను శాలువాతో సన్మానించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకన్న, యాకమ్మ, రామన్న, రమేష్, బాలాజీ, వీరన్న ,నాగేందర్, సంధ్య, చిలకమ్మ, బుజ్జి ,బోడమ్మ, కిషన్ ,విజయ్, మురళి, సాయికుమార్, వినోద్, చందు, అనిల్ ,రవి తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి శ్రేష్ఠ ను ఆశీర్వదించిన

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తరంగాలు /చెన్నారావుపేట:**
నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల రాజేశ్వరి-మనోహర్ దంపతుల పుత్రిక చిన్నారి శ్రేష్ఠ నూతన వస్త్రఅలంకరణ కార్యక్రమం నర్సంపేట పట్టణంలోని సత్యం ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారి శ్రేష్ఠ ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, సీనియర్ నాయకులు గంధం నరేందర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మైదం రాకేష్, నర్సంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్ద అఖిల్, మచ్చకంటి మనోజ్ కుమార్, సంగెపు సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్



**తరంగాలు/ పరకాల**
పరకాల పట్టణం లోని మాధురి ఫ్యాన్సీ క్లాత్ స్టోర్స్ యజమాని ఎల్లంకి వీరేష్ సతీమణి కీ,,శే,, ఎల్లంకి శోభారాణి ఆదివారం రోజున అనారోగ్యంతో మరణించగా పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బండి శ్రీధర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరిక

## పిఎసిఎస్ డైరెక్టర్ బుర్రి బిక్షపతి, సీనియర్ నాయకులు పుట్ట బద్రి



**తరంగాలు/ పరకాల**
పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ బుర్రి బిక్షపతి, సీనియర్ నాయకులు పుట్ట బద్రి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లబోయిన శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు పుట్టరాజు, మాజీ ఉపసర్పంచ్ ఆముదాపల్లి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# సైదులు కుటుంబానికి ఆసరాగా నిలిచి,4 లక్షలు అందజేసిన స్నేహితులు

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



మిర్యాలగూడ ఇటీవలే 27 వ వార్డు శాంతినగర్ కు చెందిన పోగుల సైదులు మరణించడం జరిగింది అతని కుటుంబానికి ఆసరాగా అతని చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి ఒక నాలుగు లక్షల రూపాయలను వారి కుమార్తె పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది దానికి సంబంధించిన డిపాజిట్ పత్రాలను అతని పెద్దకర్మ రోజు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అతని చిన్ననాటి మిత్రులు ఉదయ భాస్కర్, రవి కిరణ్ ,రఘు, రామకృష్ణ,నగేష్,రవి, నరసింహ చారి,ఏడుకొండలు, రామారావు,జనార్ధన్ ,నాగేందర్ ,చంద్రశేఖర్ రాజేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# టీ జీ ఈ జే ఏ సీ వన సమారాధనలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు

-ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి
-ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు
-రాబోయే మార్చి తరువాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కృషి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఉద్యోగులు సహకరిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. ఆదివారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన,ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆత్మీయ అతిథులుగా హాజరు కాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ లు ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.... ఉద్యోగులు కోరుకున్న మార్పు ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ముఖ్యమంత్రి ధైర్యం చేసి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పేపర్ లలో ప్రభుత్వ ఉద్యోగులు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజల అవసరాలు గమనించే ఉద్యోగులు ఇచ్చిన తీర్పుగా ఇది భావిస్తామని, ప్రజల కష్టాలను తీర్చగలిగేది ఉద్యోగులు మాత్రమేనని అన్నారు.ప్రజలు తమకు జరిగే మంచిలో అధికారుల, ఉద్యోగుల పేర్లు శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారని మంత్రి తెలిపారు.ఉద్యోగుల కష్టాన్ని,త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు.40 సంవత్సరాలుగా తన హయాంలో పనిచేసిన అధికారుల కారణంగానే ప్రజలు తనను గుర్తు పెట్టుకున్నారని,రోడ్డు వేసిన,నీటిపారుదల పనులు జరిగిన,అభివృద్ధి కార్యక్రమాల్లో ఉద్యోగుల శ్రమ ఉందని అన్నారు.గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారని,పూర్వ వైభవం తీసుకుని రావడంలో ఉద్యోగులు దృష్టి సారించాలని అన్నారు.ఉద్యోగులకు రావాల్సిన ప్రతి అంశాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యతని,బాకీలను దశల వారీగా చెల్లిస్తూ ఉద్యోగులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఉద్యోగులకు తెలుసని,పేద ప్రజలు,రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉద్యోగులు నిజాయితీగా పని చేసే శక్తిని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధనలో 204 ఉద్యోగ సంఘాలు ఏకధాటిగా పోరాటం చేశాయని, వీరి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఉద్యోగుల కోరడంతో నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ఏ ఉద్యోగి, మహిళా,రైతు,జర్నలిస్టులు వారి అభిప్రాయాన్ని స్వేచ్ఛగా తెలిపే అవకాశం లేదని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అవుతుందని, ఉద్యోగులకు భరోసా కల్పించడమే కాకుండా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని అన్నారు.ప్రభుత్వం చిత్తశుద్ధితో దుబారాలు చేయకుండా జాగ్రత్తగా ఖర్చు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించడంతో పాటు గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన డీఏ లను క్రమ పద్ధతిలో మంజూరు చేస్తామని అన్నారు.రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎం చర్చించారని, ఆర్థికేతర ఇబ్బందులను వచ్చే మార్చి లోపల పూర్తి చేస్తామని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఉద్యోగులు సంతృప్తి చెందే విధంగా, వారి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులేని సమస్యలను ఈ సంవత్సరం క్యాలెండర్ మారే లోపల పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.గత ప్రభుత్వాలు ఖమ్మం జిల్లాను అశ్రద్ధ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఖమ్మం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉద్యోగులకు స్వేచ్ఛ,గౌరవం లేదని, అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి గుర్తు చేశారు.గతంలో టీచర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా టీచర్లకు బదిలీలు,పదోన్నతులు కల్పించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ ఉద్యోగిని ఎటువంటి ఇబ్బందులకు పెట్టదని తెలిపారు. కొంతమంది ప్రశాంత వాతావరణం పాడు చేసే విధంగా అపోహలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తూ ఉద్యోగులపై భారం తగ్గిస్తున్నామని అన్నారు.ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ,గత 10 నెలల కాలంలో నిర్బంధ ప్రభుత్వం పోయి ప్రజాస్వామ్య ప్రభుత్వం వచ్చాక మన హక్కుల గురించి ప్రశ్నించే స్వేచ్ఛ మనకు లభించిందని, సీఎం మన సమస్యల పరిష్కారం కోసం మనతో సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు.గత పది సంవత్సరాలలో ఉద్యోగుల జేఏసీ లేదని,సర్వీస్ రూల్స్ లేవని,ప్రశ్నిస్తే ప్రతిబంధకాలు, క్రిమినల్ కేసులు నమోదు చేశారని అన్నారు.రాబోయే మార్చి తర్వాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారని,ఉప



ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, దీపావళి తర్వాత ఆర్థికేతర సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని సీఎం ఆదేశించారని తెలిపారు.రైతులు, మహిళలతో పాటుగా ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి ప్రాధాన్యమేనని సీఎం తెలిపారని, ప్రతి ఒక్కరితో చర్చించి ఇచ్చిన మాటలు అమలు చేస్తామని అన్నారు.ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ,.... తెలంగాణ రావడానికి ఖమ్మం జిల్లా చైతన్యం కారణమని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి సీఎం ముందుకు వచ్చారని అన్నారు. ఉద్యోసమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపారు.
సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణతో పాటు ఆర్కెస్ట్రా, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశిష్టంగా అలరించాయి.జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అన్నం శ్రీనివాస రావును, వనజీవి రామయ్యలను, సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ఉద్యోగులను ఉద్యోగ సంఘాల తరపున ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు వారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏ.నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్,ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ,టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్య నారాయణ,టి.జి. ఓ.జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేదాద్రి, టి.జి.హెచ్.డబ్ల్యు.ఓ.జిల్లా అధ్యక్షులు కోటిపాక రుక్మారావు,దేవరకొండ సైదులు,నాగిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు,పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిని మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నాయకులు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన బారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఆదివారం రోజు కరీంనగర్ జిల్లా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువతో సన్మానించిన ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ బందారపు లింగుస్వామి,కో కన్వీనర్ కొత్త శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, సీనియర్ నాయకులు మైసొళ్ళ నరసింహ తదితరులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసి రానున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ సీనియర్ నాయకుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు బందారపు లింగస్వామికి ఎమ్మెల్సీ టికెట్ ఇప్పించాలని కోరడం జరిగినది.

# కేంద్రమంత్రిపై కేసు నమోదు



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ప్రముఖ నటుడు, కేంద్రమంత్రి సురేశ్ గోపి పై ఆదివారం కేసు నమోదైంది. కేరళలో త్రిశ్శూర్ పూరం అనేది ప్రసిద్ధమైన ఉత్సవం. లోక్‌సభ ఎన్నికల సమయంలో త్రిశ్శూర్ నుంచి పోటీకి దిగిన సురేశ్ గోపి.. త్రిశ్శూర్ ఉత్సవానికి తన వాహనంలో కాకుండా అంబులెన్స్‌లో వచ్చారు. దీన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. దీంతో ఆయనపై రాజకీయపక్షాల ఫిర్యాదు చేయడంతో.. కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు.

# కుల గణన సర్వేలో కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములు కావాలి..





**-కుల గణన దేశానికే రోల్ మోడల్**
**-నియోజకవర్గంలో 101 కోట్ల 79 లక్షల 20వేల 432 రూపాయలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఖర్చు చేశారు**
**-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

తరంగాలు/ పరకాల

ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల మండలం, నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, గణన సర్వేపై అవగాహన కల్పిస్తూ కార్యకర్తలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నెల 6 నుండి 16 నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పేదల, బడుగుల సంక్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని అన్నారు. కుల గణన దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఒక్కో ఎన్యుమరేటర్ 150 కుటుంబాలను సేకరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.సమగ్ర కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి వచ్చిన ఎన్యుమరేటర్ లకు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ సర్వేతోనే సాధ్యమవుతుందని, రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే సీఎం రేవంత్ రెడ్డి సర్వే చేయాలనినిర్ణయించారని, ఈ సర్వే దేశంలో ఒక రోల్ మోడల్గా నిలుస్తుందని అన్నారు.ఈ సర్వే ద్వారా బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని, వివిధ కులాలకు చెందిన ప్రతి కుటుంబం సామాజిక స్థితి, ఆదాయ, సంపద, విద్య, ఉపాది, ఇళ్ల నిర్మాణం, భూమి పైన హక్కులు, రాకీయ ప్రాతినిధ్యం వంటి వివిధ అంశాలను మదింపు చేయడం ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని అన్నారు. అందుకు తాను నిత్యం ప్రజలతో ఉంటూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నియోజకవర్గంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నాను అని తెలిపారు. ఈ 7 నెలల కాలంలో మొత్తం నియోజకవర్గంలో 101 కోట్ల 79 లక్షల 20వేల 432 రూపాయలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి సంక్షేమానికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. కాకతీయ టెక్స్టైల్ పార్కులో కొత్త కంపెనీలు తీసుకురావడానికి ముఖ్యమంత్రి ఆయా కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. త్వరలోనే కొత్త కంపెనీలు రాబోతున్నాయి అని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి సామాజిక ఆర్థిక ప్రయోజనాలు సమకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలగురి బిక్షపతి, మాజీ ఎంపీపీ తక్కెళ్ళపల్లి స్వర్ణలత, పాడి కల్పన దేవి, ఏ ఎం సి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల టౌన్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, సోద అనిత రామకృష్ణ, పరకాల టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, పరకాల మండల మహిళా అధ్యక్షురాలు పసుల విజయ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం అధ్యక్షుడిగా జంగిలి రాములు యాదవ్

**సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు...**



తరంగాలు/ చెన్నారావుపేట:

నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన జంగిలి రాములు యాదవ కుల సంఘనికి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ లు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జంగిలి రాములుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి,ఇదునూరి సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర పోయిన రమేష్, జమ్ముల సోమయ్య,మాజీ వార్డ్ మెంబర్ పోలిశెట్టి భాను ప్రకాష్,నాగారం కాంగ్రెస్ నాయకులు కర్కాల మల్లారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ యూట్యూబ్ ఛానల్స్ అధినేతల రాష్ట్రఅసోసియేషన్ సమావేశం




తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.

ఆదివారం నాడు గుంటూరులో జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గామాట్లాడుతున్నV V B9 న్యూస్ ఛానల్ అది నేత వల్లాపురపు.వెంకట బాబు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణి



తరంగాలు/చెన్నారావుపేట :

చెన్నారావుపేట మండలం ఎల్లయ్యగూడెం గ్రామానికి చెందిన పానుగంటి సారయ్య మృతి చెందాడు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఎల్లయ్యగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు 100 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన జినుకల కనుకమల్లు,భాష బోయిన వెంకటేశ్వర్లు,చిప్ప లక్ష్మణ్,చిప్ప ఈశ్వ,భాష బోయిన బిక్షపతి,మంచోజు వెంకటేశ్వర్లు,బత్తిని వీరన్న.ఎదురబోయిన భద్రయ్య,అబ్బనాపురం నర్సింహచారిభాషబోయిన రమేష్,కర్రె కుమారు,మంచాల శ్రీనివాసు,రూపిక శ్రావణ్ కుమార్,పోతరాజు నర్సయ్య లకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపాం



తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.

ఏపీఎంఎస్ఐడీసీ ఎండీగా పని చేస్తున్న ఆయనను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేసింది. ఐఏఎస్ గా తొలి పోస్టింగ్ ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడు సబ్ కలెక్టర్ గా పనిచేశారు.దీంతో ఆయనకు నూజివీడు, మైలవరం నియోజక వర్గాలపై అవగాహన ఉంది. ఈయన తిరుపతి జిల్లా కలెక్టర్ గా పనిచేశారు.

## 'ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం"







**-"జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని శాశ్వతం పటిష్ట పరచడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు తన్నీరు నాగేశ్వరరావు"**
**ఆదివారం నాడు**

తరంగాలు/ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.

విజయవాడ లో శేష సాయి కళ్యాణ మండపం. నందు ఇటీవల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా దేవినేని అవినాష్ ప్రమాణ స్వీకార మహోత్సవం మరియు ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా, కృష్ణ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, పేర్ని నాని, ఎమ్మెల్సీలు అరుణ్ కుమార్, రూహూల, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ రావు,ఏపీ ఫైబర్ మాజీ చైర్మన్ పుంగనూరు గౌతమ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు, నందిగామ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగొట్ల స్వామి దాస్, జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, సర్నల తిరుపతి రావు పాల్గొన్నారు.బి ముందుగా సభాముఖంగా నూతన జిల్లా అధ్యక్షులుగా నియమితులైన దేవినేని అవినాష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.బిఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని, కార్యకర్తకు విలువ ఇస్తూ వారి కష్టాలలో అండగా నిలవాలన్నారు. ఏమైనా తారతమ్యాలు ఉంటే పక్కనపెట్టి, పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో అధికారమే లక్ష్యంగా పని చేయాలన్నారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాల ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా గాలికి వదిలేసి ప్రజల్ని మోసం చేసిందని ప్రజల తరఫున ప్రశ్నిస్తూ ఎప్పుడు పోరాటానికి వైసీపీ సిద్ధమని తెలియజేశారు అధికారం ఉన్నా లేకపోయినా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల మధ్య ఉండాలి, ప్రజల కష్టాలు అవసరాలు తెలుసుకోండని చెప్పడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలహీనమవుతుంది జగన్మోహన్ రెడ్డి తప్పకుండా సీఎం అవుతారని, అలాగే జగన్మోహన్ రెడ్డి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా దేవినేని అవినాష్ జిల్లా అధ్యక్షుడిగా నియమించి జిల్లాకి మంచి జోష్ ని తీసుకొచ్చారని, అధ్యక్షులుగా నియమంచి నెల రోజులు వ్యవధిలోని కార్యకర్తలుగా



అండగా ఉంటూ జగ్గయ్యపేటకి రెండు పర్యాయలుగా విచ్చేయటం అక్కడ కార్యకర్తలు అండగా ఉంటాం జరిగిందని తెలియజేశారు. పార్టీ కోసం ఎవరైతే కష్టపడతారో, ఎవరైతే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉంటారో వారి గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్, సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

## సామినేని ఉదయభాను మాజీ మంత్రి నెట్టెం రఘురామ్‌ని ఆయన నివాసంలో కలవడం జరిగింది.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెట్టెం రఘురామ్-సామినేని ఉదయభాను మాట్లాడుతూ తెలుగుదేశం-జనసేన- బీజేపీ పార్టీ సమన్వయంతో ముందుకెళ్లాలని నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్రంలో రాష్ట్రంలో ఉమ్మడిగా అభివృద్ధి చెందుతుందని NTR జిల్లాలో కూటమిలో ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా ముందుకు సాగేందుకు ఇరువురం ప్రయత్నం చేస్తామని అన్నారు.

## ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు



**అమనగల్లు, తరంగాలు**
అమనగల్లు పట్టణంలో ఆదివారం ముస్లిం మైనారిటీలు అత్యంత భక్తి శ్రద్ధలతో గ్యార్మీ షరీఫ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసే పాక్ చిల్లా వద్ద ముస్లింల మత గురువు హజ్రత్ సయ్యద్ జహిర్దిన్ షా ఖాద్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణ ముస్లిం మైనారిటీలు గ్యార్మీ షరీఫ్ జెండాతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌసే పాక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమాలు నిర్వహించారు. బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో అతని నివాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదర్సా దారులు ఉలుం అన్వరే ముస్తఫా ప్రిన్సిపాల్ మౌలానా అబ్దుల్ కరిం, మజీద్ అధ్యక్షులు గౌస్ మైనోద్దిన్, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ హబీబ్, సయ్యద్ అఫ్రీదీ, సయ్యద్ ఫర్దిన్, సయ్యద్ ఇర్ఫాన్, యం డి మహబూబ్, అహ్మద్, అక్బర్, మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర గ్రామంలో ఎల్ఆర్ఎస్ డాక్యుమెంట్స్ వెరిఫికేషన్



**కల్వకుర్తి, తరంగాలు**
కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో 2020లో ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీం) దరఖాస్తు చేసుకున్న వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం 2023లో ఎల్ఆర్ఎస్ పై కీలక నిర్ణయం తీసుకుంది. తాండ్ర గ్రామంలో 526 డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ పూర్తయినవిగా, 120 కారణాలవల్ల కొన్ని ఫోన్ నెంబర్ మార్పు కారణంగా ఇబ్బందులు తలెత్తాయని గ్రామ కార్యదర్శి సాయి లీల వివరించారు. ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్స్ మరియు ఈసీ తీసుకొని రావాలని, ఈ నెల 15వ తేదీ లోపు డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ చేసుకోవాలని తాండ్ర గ్రామపంచాయతీ కార్యదర్శి సాయి లీల తెలిపారు.

## కారు బైక్ ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

**వనపర్తి తరంగాలు**
ఎదురెదురుగా వస్తున్న కారు బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన వనపర్తి మండలం రాజపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తకోటకు చెందిన వ్యక్తి బైకుపై కొత్తకోట వైపు వెళ్తుండగా అదే సమయంలో వనపర్తి కి వస్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బాధితుడిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీసీ కులగణను వ్యతిరేకించడం సిగ్గు చేటు

**తరంగాలు/నర్సంపేట ఆర్సీ :-**
రాష్ట్రంలో చేపడుతున్న బీసీ కులగణను వ్యతిరేకించడం సిగ్గుమాలిన చర్య అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ నెక్కొండ మార్కెట్‌కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు. ఆదివారం నెక్కొండ ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కోటా పెంచేందుకు బీసీ కులగలను చేపడుతుంటే హర్షించేది పోయి విమర్శించడం సిగ్గుమాలిన చర్య అని దుయ్యబట్టారు. బీసీ లకు రిజర్వేషన్ లను పెంచడానికి బిఆర్ఎస్ పార్టీ అనుకూలమా...వ్యతిరేకమా చెప్పాలని డిమాండ్ చేశారు. మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రమిస్తే అప్పుల కుప్పగా చేసిన బిఆర్ఎస్ పార్టీ నేడు ఆ అప్పుల మిత్తి కట్టడానికే రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడుతుందన్నారు. రాష్ట్రం రాకముందు చెప్పులు లేని బిఆర్ఎస్ నాయకులు కోట్లకు ఎలా పరిగెత్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమంగా సంపాదించక పోతే భయం ఎందుకని, రాష్ట్రం అప్పుల్లో ఉన్నా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నా విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే రైతులు తీసుకున్న అప్పుకు మిత్తికి సరిపోలేదు అన్నారు. అలాంటిది ఏకకాలంలో 2 లక్షల



రుణమాఫీ చేస్తే విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని అన్నారు. గత పది సంవత్సరాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వని నాయకులు మాట్లాడడం సరికాదన్నారు. నెక్కొండకు సివిల్ హాస్పిటల్ ను తీసుకురావాలని మాట్లాడే బిఆర్ఎస్ నాయకులు అధికారం ఉన్నప్పుడు గుడ్డి గుర్రానికి పండ్లు తోమరా అని విమర్శించారు. నెక్కొండను ఎలా అభివృద్ధి చేయాలో మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి తెలుసని మీరు నెక్కొండకు ఏం చేశారు చెప్పాలని డిమాండ్ చేశారు. నెక్కొండను మాజీ మంత్రి హరీష్ రావు దత్తత తీసుకొని ఏం చేశారో చెప్పాలని అ దత్తపుత్రున్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే స్థానిక సంస్థల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి జమ్ముల సోమయ్య బొమ్మర బోయిన రమేష్ మాజీ వార్డ్ మెంబర్ పోలిశెట్టి భాను ప్రకాష్ కాంగ్రెస్ నాయకులు జంగిలి రాములు ముమ్వ వెంకటేశ్వర్ రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి మల్లారెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెస్ చార్జీల పెంపుతో 8.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

**-ఉత్తర్వులు జారీపై వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం హర్షం**

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :**
రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడం వల్ల ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు చెందిన 8.50 లక్షల మంది విద్యార్థిని, విద్యార్థులకు, లబ్ధి చేకూరుతుందని, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం పేర్కొన్నారు. విద్యార్థులకు, సంబంధించిన మెస్ చార్జీలను పెంచుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మెస్ కాస్మోటిక్ చార్జీల పెంపుతో చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్న విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం 3 నుంచి 7 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు మెస్ ఛార్జీలు రూ 950 నుంచి రూ 1330కు పెరిగాయని 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ 1100 నుంచి రూ 1540 కు ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ





విద్యార్థులకు రూ 1500 నుంచి రూ.2100కు పెరిగాయని కుల్ల యాకాంతం తెలిపారు. కాస్మో టిక్ చార్జీల విషయానికి వస్తే 3 నుంచి 7వ తరగతి విద్యార్థి నులకు రూ 55 నుంచి 175 రూపాయల వరకు 8 నుంచి 10 తరగతి విద్యార్థి నులకు రూ. 75 నుంచి రూ 275కు పెరిగాయని అలాగే 3 నుంచి 7వ విద్యార్థులకు రూ.62 నుంచి 150కు 8 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు. రూ.62 నుంచి 200 రూపాయలు పెంచడం జరిగిందని ఆయన వివరించారు. గత బీఆర్ఎస్ పాలనలో ముఖ్యంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వాకం వల్ల విద్యార్థులకు, మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచకపోగా సకాలంలో నైనా బోధన రుసుములు ఉపకార వేతనాలు అందించలేదని ఆరోపించారు. భవిష్యత్తుపై విద్యార్థులకు,యువతకు ఆశలు కల్పిస్తూ కేసీఆర్ ప్రకటించిన బంగారు తెలంగాణ భ్రమల తెలంగాణగా మారిపోయిందని, బిఆర్ఎస్ ప్రభుత్వ బాధ్యతారహిత్య వైఖరితో విద్యారంగం మునుపెన్నడు లేని విధంగా తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టివేతకు గురైందని ఆయన విమర్శించారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యారంగానికి సంబంధించిన పథకాల హామీలను ప్రణాళిక బద్ధంగా అమలు చేయడానికి అడుగులు వేస్తున్నారని అందులో భాగంగానే పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ గురుకులాలు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు,సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచారని పేర్కొన్నారు. మెస్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సహచర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆటో కార్మికులను ఆదుకోవాల్సిందే

**-మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**తరంగాలు/ చెన్నారావుపేట :**
ఆటో కార్మికులను ఆదుకోవాల్సిందేనని మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం వడ్డేపల్లి ఇంటి వద్ద మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణానికి తాము వ్యతిరేకం కాదు అని,అయితే వారికి కుడా ఉచిత ప్రయాణం అందించలేని దుస్థితి అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టి, అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం హామీలు అమలు చేయలేక... ప్రతిపక్ష పార్టీ నాయకులను టార్గెట్ చేస్తోందని అన్నారు. ప్రజల తరపున బీఆర్ఎస్ పార్టీ



పోరాడుతుందని అన్నారు. ప్రతీ రెండు నెలలకొకసారి ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని తెలిపారు. 300 రోజుల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గ ప్రజలు సంతోషంగా లేరని విమర్శించారు. ప్రజా పాలన అన్నారు కానీ ఇది ప్రతీకార పాలన అని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 10 లక్షల మంది ఆటో కార్మికుల జీవితాలు, వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆటో కార్మికులకు నెలకు రూ 12 వేల భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల కోసం కార్మిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. మృతి చెందిన ఆటోకార్మికుల కుటుంబాలకు సాయంగా రూ 25 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఆటో యూనియన్ నాయకులు రవీందర్ రెడ్డి,సంజీవ, బాబు, జయరాం, యాదగిరిస్వామి, కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి, వెంకన్న, రమేష్, దేవేందర్, నర్సింగ్, వెంకటస్వామి, రమేష్, పరుశురాం సాయిలు, శివ, తదితరులు పాల్గొన్నారు.

RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper

# గూగులోత్ బొంద్యాలు భౌతిక దేహానికి నివాళులర్పించిన...

-వర్ధన్నపేట మండల బీఆర్ఎస్ నాయకులు...





**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండలం,రాందన్ తండా టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ భాస్కర్ తండ్రి గూగులోత్ బొంద్యాలు(80) అనారోగ్యంతో మృతి చెందాడు.ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వర్ధన్నపేట బీఆర్ఎస్ నాయకులు బొంద్యాలు భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారుడితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి,ఆత్మ చైర్మన్ నల్లబెల్లి ఎంపీటీసీ దుగ్యాల జ్యోతి మాధవరావు,మాజీ సర్పంచ్ గోపాల్, మాజీ ఎంపీటీసీఅనసూయ మ్యాంగ్య,సీనియర్ నాయకులు పిట్టల రాజు,ఆలియా నాయక్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి




**తరంగాలు ప్రతినిధి /వరంగల్**

మడికొండ సత్యసాయి గార్డెన్స్ లో స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కూతురు నిఖిత రెడ్డి – అవినాష్ రెడ్డి ల వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ శ్రీ బలరాం నాయక్ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,మండల, గ్రామ స్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జంగా రాఘవ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన

వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తరంగాలు ప్రతినిధి/ హనుమకొండ**

మడికొండ సత్యసాయి కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కుమార్తె వివాహానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులైన డాక్టర్ నికితా రెడ్డి- డాక్టర్ అవినాష్ రెడ్డి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# వరంగల్ మహానగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తాం











-రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ సమాచార ,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

-మేయర్,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో కలసి భద్రకాళి బండ్, భద్రకాళి చెరువు, మాడవీధులను పరిశీలించిన మంత్రి పొంగులేటి

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**

వరంగల్ మహా నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేయుటకు అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు,వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య లతో కలిసి వరంగల్ నగరంలోని భద్రకాళి బండ్ సుందరీకరణ పనులను, భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణ పనులను, నిర్మిస్తున్న భద్రకాళి మాడ వీధులను పరిశీలించి, పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణకు ప్రభుత్వం 158 కోట్లు మంజూరు చేసిందని,బొంది వాగు నాలా, భద్రకాళి నాలా, భద్రకాళి క్యాచ్మెంట్ ఏరియాలలో చేపట్టే వరద నివారణకు సంబంధించిన అభివృద్ధి పనుల మ్యాప్ ను మంత్రి పరిశీలించి,



వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని సమర్ధవంతంగా ఆయా పనులు నిర్వహించుటకు మంత్రి తగు సూచనలు చేశారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ క్రీస్తుపూర్వం 600 ఏళ్ల క్రింద నిర్మించిన భద్రకాళి అమ్మవారి దేవాలయానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమం, ఉమ్మడి నిజాంబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారని,ఈ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ పట్టణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

వరంగల్ సమగ్రాభివృద్ధి చర్యల్లో భాగంగా భక్తుల అభిరుచికి అనుగుణంగా భద్రకాళి ఆలయం, మాడ వీధులను ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి. చేస్తామని అన్నారు. ఆలయాన్ని అనుకొని ఉన్న చెరువు ను అభివృద్ధి చేయడానికి పరిశీలించడం జరిగిందని, సుమారు 380 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు పూడిక పేరుకుపోయి, చెరువు లోతు తగ్గి సమాంతరంగా మారడం కారణంగా నీరు నిలువ సామర్థ్యం తగ్గిపోయిందని, వెంటనే చెరువు పూడికతీతకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను అదేశిచడం జరిగిందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన వెంటనే వరంగల్ ప్రాంత వాసులకు ఎయిర్పోర్టు సేవలు అందుబాటులోకి తీసుకురానట్లు తెలిపారు. ఓ ఆర్ ఆర్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు లతో పాటు రాబోయే 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు అవసరమగు మౌలిక వసతులు, అండర్ డ్రైనేజీ, ఎలక్ట్రిఫికేషన్ తదితర మౌలిక వసతులు కల్పించుటకు ప్రణాళికలను తయారు చేయడం జరిగిందని తెలిపారు.త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళోజీ నారాయణరావు కళా క్షేత్రాన్ని, పట్టణానికి సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని. మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సర్వే చేయించి అక్రమ నిర్మాణం తొలగిస్తామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, కుడా పిఓ అజిత్ రెడ్డి, జిడబ్ల్యుఎంసి ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ లు భీం రావు, సంతోష్ బాబు, సీతారాం, ఇరిగేషన్, కూడా, జిడబ్ల్యూ ఎంసీ, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రవిచంద్ర





**తరంగాలు ప్రతినిధి /వరంగల్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు డాక్టర్ నికితారెడ్డి -డాక్టర్ అవినాష్ రెడ్డిలకు తన ఆశీస్సులు అందజేశారు.రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి-సుజాతల చిన్న కూతురు నికితారెడ్డి పెళ్లి అవినాష్ రెడ్డితో హన్మకొండ మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి,పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper

# పేద ప్రజల గుండెచప్పుడు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి**
రాయపర్తి మండలం ఉక్కల్ గ్రామానికి చెందిన కందుకూరు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.నిరుపేద కుటుంబానికి చెందినటువంటి లక్ష్మి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలనే ఉద్దేశంతో నిరుపేదల ఆపద్బాంధవుడు,పేద ప్రజల గుండెచప్పుడు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసి అండగా నిలిచారు.నిరుపేద ప్రజలకు నేనున్నానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి కి లక్ష్మి కుటుంబ సభ్యులు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలంగాణ రాష్ట్ర ఎస్టి యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్ తెలియజేశారు. నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మా కుటుంబానికి అండగా నిలిచిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ఎప్పుడు రుణపడి ఉంటామని, బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏతాకుల మధుకర్ రెడ్డి, యాదవ రెడ్డి, కోల సంపత్,ఎండి యూసుఫ్, విజయ ,సోములు ,సుమలత, ఉపేంద్ర, ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.

# మహానీయుల ఆశయ సాధనే జ్ఞాన వేదిక లక్ష్యం





**-విద్య,ఆర్థిక,సామాజిక, రాజకీయ జ్ఞాన వేదికను ప్రారంభించిన మాజీ ఎంపీ పసునూరి దయాకర్**

**తెలంగాణ ప్రతినిధి/ వర్ధన్నపేట**
వర్ధన్నపేట మండల కేంద్రంలో యూత్ ఫర్ డెమోక్రటిక్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా, ఆర్థిక,సామాజిక,రాజకీయ విజ్ఞాన కేంద్రాన్ని వరంగల్ పార్లమెంట్ మాజీ సభ్యులు పసునూరి దయాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.మహానీయుల ఆలోచన విధానాన్ని ప్రజలలో యువతలో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ గ్రామాన మహానీయుల ఆలోచన విధానాన్ని వ్యాప్తించ చేసే విధంగా జ్ఞాన సమాజం నిర్మాణం కోసం జ్ఞాన వేదిక పనిచేస్తుందని స్వచ్ఛంద సంస్థ పని విధానంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి ఒక నూతన కార్యక్రమంలో భాగంగా విజ్ఞాన వేదిక కేంద్రాన్ని నిర్వహించిన జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ సన్మానించడం జరిగింది.జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ విజ్ఞాన వేదిక విద్యా అవగాహనపై ఆర్థిక అభివృద్ధి కొరకు సామాజికపరమైన అంశాలను చర్చించి రాజకీయ అభివృద్ధి వేదికగా పనిచేస్తుందని తెలియజేశారు. మహానీయుల ఆశయ సాధనలో భారత రాజ్యాంగం పట్ల అవగాహనతో పాటు గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ,అంబేద్కర్ వాది వ్యాపారవేత్త ఇల్లందుల సుదర్శన్,మాదిగ జేఏసీ నాయకులు మిద్దపాక రవీందర్,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,జన్ను రాములు చిన్నపాక శ్రీనివాస్, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, వల్లందాస్ వెంకన్న, కంచర్ల మహేష్, గోలి సుధాకర్ చిన్న పెల్లి రాజు, మారతల్లి ఎల్లయ్య,జంగిలి బాబు, జన్ను రాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డికి సీఎం రేవంత్ పరామర్శ







**తరంగాలు ప్రతినిధి /హైదరాబాద్**
కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అక్టోబర్ 3న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడంతో ప్రమాదవశాత్తు వేదిక కూలి కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదులో గల ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం హైదరాబాద్ బంజారాహిల్స్ లో తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న ఝాన్సీ రెడ్డి ని సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి , హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలని, త్వరగా కోలుకొని ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. ఝాన్సీ రెడ్డి ని పరామర్శించేందుకు బంజారాహిల్స్ లో గల తన స్వగృహానికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ని, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ని, ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి ని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆహ్వానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం ...

**– అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రునికి మీమున్నామని భరోసా కల్పించిన చిన్ననాటి మిత్రులు ...**



**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి**
మానవసేవే మాధవ సేవ అన్న నానిడినే స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు.రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన మామిడాల ప్రశాంత్ హైదరాబాద్ లో కండక్టర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.గత కొద్దినెలలుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రికే పరిమితమయ్యాడు.ఓ వైపు వైద్య ఖర్చులు.. మరో వైపు కుటుంబ పోషణకు అయ్యే ఖర్చులతో ఇబ్బంది పడుతున్నాడు.సమాచారం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు వెంటనే ప్రశాంత్ ను పరామర్శించి ఆర్థికసహాయం అందజేశారు.మిత్రుడితో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.స్నేహితుడికి మేమున్నాము అంటూ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జెల్ల శ్రీధర్,బాల్య స్నేహితులు మామిడాల యకబ్రం, పరుపాటి కిరణ్ కుమార్ రెడ్డి, యాకబ్ రెడ్డి,బెల్లి ఎల్లయ్య, చిలువేరు సునీల్ కుమార్, లేతకుల ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సంధి అశోక్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, దేవేందర్,సుధాకర్, వేముల రాజేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన కటకం మృత్యుంజయమ్



**తరంగాలు గంభీరావుపేట**
గంభీరావుపేట మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు సెంటర్లను ఆకస్మాత్తుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ గంభీ రావుపేటలోని దత్త సాయి మందిరం, హనుమాన్ టెంపుల్ ఆవరణంలో ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో నడుస్తున్న వడ్లకొనుగోలు పరిస్థితిని చూడడానికి విచ్చేసిన కలెక్టర్ గారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం రైతుల సమస్యను వడ్ల కొనుగోళ్ల విషయాన్ని వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొని రావడానికి కొన్ని రైస్ మిల్లు యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయని సీరియస్ గా తేమశాతం వచ్చిన వడ్లను నేను వెంటనే మిల్లులకు తరలించాలని మొన్న కురిసిన అకాల వర్షానికి రైతులంతా హరిగోసపడ్డారని ఎవరైతే రైస్ మిల్లర్ లు వడ్లను దించుకోరో ఆట్టి రైస్ మిల్లు పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గంభీరావుపేట టు లింగన్నపేట నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనిని మళ్లీ వానకాలంలోపు పూర్తి అయ్యేవిధంగా చూడాలని వడ్లు కొనుగోలు పూర్తయింతవరకు అధికారులతో ప్రతినిత్యం పర్యవేక్షణ చేయాలని కోరినారు.

# బహుజన్ సమాజ్ పార్టీ నూతనకమిటీ అధ్యక్షులుగా మాసూర్ నాగరాజు.



**శేరిలింగంపల్లి, తరంగాలు**
రంగారెడ్డి జిల్లాలోని శేరీలింగంపల్లి అసేంబ్లి నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షులు గా మసూర్ నాగరాజుని నియమిస్తూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు నియామక పత్రాం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుండేల దర్మేందర్ రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్ జిల్లా కార్యదర్శి బచ్చిగళ్ళ నితిన్ కిషోర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అకాడమీలు ఛాంపియన్ల చిరునామాగా మారాలి

**– తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి**
**–కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించిన చైర్మన్**



**కరీంనగర్, తరంగాలు**
తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అకాడమీలు ఛాంపియన్లకు కేరాఫ్ అడ్రస్ గా మారాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించిన చైర్మన్ అకాడమీ విద్యార్థి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా ప్రతిభకు పదును పెట్టడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూల్ లను అకాడమీ లను నిర్వహిస్తుందని, బావి ఛాంపియన్లకు అకాడమీలు అడ్రసులుగా మారాలని అందుకోసం విద్యార్థి క్రీడాకారులకు ఎటువంటి సహకారాన్ని ప్రోత్సాహాన్ని అందజేయడానికి ముందుందని ఆయన విద్యార్థులకు వివరించారు.

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మరిన్ని క్రీడా అకాడమీలు విస్తరించే ప్రణాళికలు రూపొందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో మరిన్ని క్రీడాభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతుందని ఆయన వివరించారు. అనంతరం ఆయన డైనింగ్ హాల్, కిచెన్ విద్యార్థుల బెడ్ రూమ్ లు సందర్శించి సౌకర్యాలు మరింత మెరుగుపరచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్



**తరంగాలు పరకాలబీ**
పరకాల పట్టణం లోని మాధురి ఫ్యాన్సీ క్లాత్ స్టోర్స్ యజమాని ఎల్లంకి వీరేష్ సతీమణి కీ,,శే,, ఎల్లంకి శోభారాణి ఆదివారం రోజున అనారోగ్యంతో మరణించగా పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బండి శ్రీధర్ పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' స్క్రిప్ట్‌లో మార్పులు..?

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాలలో ఒకటి 'ఉస్తాద్ భగత్ సింగ్' . ఈ సినిమాకు గబ్బర్ సింగ్ ఫేమ్ హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. 2022లోనే మొదలైన ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వలన వాయిదా పడింది. అయితే ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రేక్షకులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ మూవీ సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా స్క్రిప్ట్‌కి సంబంధించి మార్పులు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి మార్పులు చేయమని హరీశ్‌ను పవన్ కోరగా.. హరీశ్ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. కొన్ని రోజుల క్రితం హరీశ్ శంకర్ పవన్‌ను కలువగా.. ఈ మార్పులు గురించి చర్చ వచ్చినట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో డైలాగ్స్‌కు సంబంధించి కూడా వాటి వెర్షన్?ను మార్చమని పవన్ కోరారని, అందుకు తగ్గట్లు హరీశ్ స్క్రిప్ట్ రీవర్క్ చేస్తున్నారని సమాచారం. కాగా ఈ మూవీ షూటింగ్ త్వరలోనే హైదరాబాద్‌లో ప్రారంభంకాబోతున్నట్లు తెలుస్తుంది.




# తప్పు సరిదిద్దుకునే పనిలో పూజా హెగ్డే.!

ఆ మధ్య సౌత్ నార్త్ ఇండస్ట్రీల్లో సూపర్ ఫామ్‌లో కనిపించిన పూజా హెగ్డే సడన్‌గా స్లో అయ్యారు. వరుస ఫెయిల్యూర్స్‌తో అమ్మడి కెరీర్ గాడి తప్పింది. దీంతో అవకాశాలు కూడా చేజారాయి. ఇప్పుడిప్పుడే మళ్లీ ఫామ్‌లోకి వస్తున్న ఈ బ్యూటీ, మళ్లీ కెరీర్ మీద ఫోకస్ చేస్తున్నారు. కొత్త ఏడాదికి కొత్త ప్లాన్‌తో సిద్ధమవుతున్నారు. రాధేశ్యామ్ రిలీజ్‌కు ముందు కెరీర్‌లో మంచి ఫామ్‌లో ఉన్నారు పూజా హెగ్డే. కానీ ఆ సినిమా ఫెయిల్యూర్ అరవింద ఆశలు ఆవిరి చేసేసింది. రాధేశ్యామ్ సూపర్ హిట్ అయితే పాన్ ఇండియా హీరోయిన్‌గా బిజీ అవ్వొచ్చని భావించిన బుట్టబొమ్మకు షాక్ తగిలింది.ఆ తరువాత నార్త్ సినిమాలు కూడా ఫెయిల్ అవ్వటంతో పూజా కెరీర్ పూర్తిగా గాడి తప్పింది. కొంత కాలం సౌత్, నార్త్ ఇండస్ట్రీలో పూజ పేరే వినిపంచలేదు. ఈ పరిస్థితుల్లో తమిళ సినిమా బుట్టబొమ్మకు మళ్లీ ఛాన్స్ ఇచ్చింది. ప్రజెంట్ సూర్య 44, దళపతి 69 సినిమాల్లో నటిస్తున్నారు పూజా హెగ్డే. తాజాగా వరుణ్ ధావన్ హీరోగా తెరకెక్కుతున్న ఓ హిందీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తిరిగి ఆఫర్స్ వస్తుండటంతో కెరీర్ మీద ఫోకస్ పెంచిన పూజా హెగ్డే కొత్త స్ట్రాటజీ సిద్ధం చేస్తున్నారు. గతంలో తాను చేసిన తప్పులను ఎనలైజ్ చేసుకొని..,ఇక మీదట చేయబోయే సినిమాల విషయంలో ఆ తప్పులు జరగకుండా చూసుకుంటానని చెబుతున్నారు. నెక్స్ ఇయర్ తన కెరీర్‌లో కొత్త టర్న్ రాబోతుందంటున్నారు బుట్టబొమ్మ.



# ఇకపై అలాంటి సాంగ్స్ చేయను..

పాన్ ఇండియా లెవల్లో అత్యధిక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో సమంత ఒకరు. ఎన్నో హిట్ చిత్రాలతో సౌత్ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న సామ్.. ఇప్పుడు బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తుంది. చివరిసారిగా ఖుషి చిత్రంలో కనిపించిన సామ్.. కొన్ని నెలలుగా మయోసైటిస్ సమస్యకు చికిత్స తీసుకుంటూ విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడిప్పుడే మీడియ ముందుకు వస్తుంది ఈ ముద్దుగుమ్మ. చాలా రోజులుగా సినిమాలకు దూరంగా ఉంటుంది సామ్. కానీ అంతకు ముందు ఆమె నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ ఇటీవలే పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంది. ఈ సిరీస్ త్వరలోనే అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. నవంబర్ 7 నుంచి ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ సిరీస్ లో బీటౌన్ హీరో వరుణ్ ధావన్ ప్రధాన పాత్ర పోషించారు. ఈ సిరీస్ ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సామ్ ఆసక్తికర కామెంట్స్ చేసింది.గతంలో ఓ మీడియకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సామ్ మాట్లాడుతూ ఆసక్తి విషయాలను పంచుకుంది. ఇక పై మీరు స్పెషల్ సాంగ్స్ చేస్తారా ? అని అడగ్గా.. చెయ్యనని చెప్పింది. అల మీరు సింగిల్ గా ఉండాలని అనుకుంటున్నారా అంటే లేదు అంటూ ఆన్సర్ ఇచ్చింది. అంటే ఇకపై సా స్పెషల్ సాంగ్స్ చేయనని.. అలాగే సింగిల్ కాకుండా మింగిల్ అవ్వడానికి రెడీగా ఉన్నానంట చెప్పిందంటూ ఈ వీడియోను తెగ షేర్ చేస్తున్నారు ఫ్యాన్స్.ఇదిలా ఉంటే.. అల్లు అర్జున్ నటించిన పు చిత్రంలో సామ్ స్పెషల్ సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. ఊ అంటావా మావ ఊహు అంటావ సాంగ్ రేంజ్ లో హిట్టయ్యిందో చెప్పక్కర్లేదు. ఇక ఇప్పుడు పుష్ప 2లోనూ స్పెషల్ సాంగ్ ఉంటుందని.. అందులో సమంతతోపాటు మరో హీరోయిన్ శ్రీలీల కూడా కనిపించనుందంటూ టాక్ వినిపిస్తుంది. కానీ దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు.

## చిలకపచ్చ చీరలో తెలుగింటి అందం.. కట్టిపడేస్తోన్న ఈషా రెబ్బ..

టాలీవుడ్ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న అతి తక్కువమంది తెలుగమ్మాయిలలో ఈషా రెబ్బ ఒకరు. తెలుగు ప్రేక్షకులకు ఈ అమ్మడు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అద్భుతమైన నటనతో సినీ ప్రియులను మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. చిన్న చిన్న సినిమాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ వయ్యారికి ఇప్పటివరకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అలాగే పెద్ద స్టార్ హీరోల సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా కనిపించింది.అంతకు ముందు ఆ తర్వాత సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. అమీ తుమీ, విస్మయం, బ్రాండ్ బాబు వంటి చిత్రాల్లో నటించింది. ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత వీర రాఘవ మూవీలోనూ మెరిసింది. ఈ చిత్రంలో పూజా హెగ్డే హీరోయిన్ కాగా.. సెకండ్ హీరోయిన్ గా కనిపించింది ఈషా. ఆ తర్వాత పలు చిత్రాల్లో కనిపించిన ఈ అమ్మడు.. ఓటీటీ ప్లాట్ ఫామ్స్ పై సందడి చేసింది. వెబ్ సిరీస్ చేస్తూ సినీ ప్రియులను అలరించింది.తాజాగా చిలకపచ్చ చీరలో అందంగా ముస్తాబయ్యింది ఈషా. ఇందుకు సంబంధించిన ఫోటోస్ ఇన్ స్టాలో షేర్ చేయగా.. నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఈషాను చూసి అందమే అసూయ పడుతుందంటూ కామెంట్స్ చేస్తున్నారు.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**